# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్ : సంపుటి : 01, సంచిక : 159, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శుక్రవారం - 16 - ఆగష్టు - 2024




## ఎన్నికల తర్వాత పవన్ కళ్యాణ్ పవర్ స్టార్ అయ్యారు..!

2లో

విజయవాడ : రాబోయే ఐదేళ్లు ముఖ్యమంత్రి చంద్రబాబుకు పెను సవాళ్లు ఎదురు కానున్నాయి అని





## ఏపీలో సంచలనం.. 16 మంది ఐపీఎస్‌లకు మెమోలు జారీ



## మధ్యంతర బెయిల్ ఇవ్వలేం: కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

సీబీఐకి నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు

2

# కలెక్టర్లు అల్ రౌండర్లుగా తయారవ్వాలి

- సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు
- డీజిల్ ధరలు పెరగడంతో ఆదాయం తగ్గిందన్న ఓ ఆటోడ్రైవర్
- ఎలక్ట్రిక్ ఇంజిన్ గా మార్చుకోవాలని చంద్రబాబు సలహా
- వేదికపైకి కలెక్టర్ ను పిలిచి ఆటోడ్రైవర్ సమస్యను పరిష్కరించాలి
- అన్న క్యాంటీన్ బ్యాంక్ అకౌంట్ వివరాలు ఇవే... విరాళాలు ఇవ్వండి
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన అన్న క్యాంటీన్లు
- గుడివాడలో క్యాంటీన్ ను ప్రారంభం
- ఎస్బీఐలో అన్న క్యాంటీన్ అకౌంట్





అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి గుడివాడలో అన్న క్యాంటీన్ పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన వివిధ వర్గాలతో ముఖాముఖి నిర్వహించారు. ఓ ఆటోడ్రైవర్ వేదికపైకి వచ్చి... డీజిల్ ఖర్చులు పెరిగిపోతున్నాయని, వచ్చే ఆదాయం మిగలడంలేదని, దానికి దానికి సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశాడు. అందుకు చంద్రబాబు స్పందిస్తూ... "నీ ఆటో డీజిల్ ఇంజిన్ ను ఎలక్ట్రిక్ ఇంజిన్ గా మార్చేయ్... అప్పుడు ఇంధన ఖర్చు తగ్గుతుంది కదా... అలా మార్చొచ్చా... దానిపై నీకేమైనా అవగాహన ఉందా?" అని అడిగారు. ఆ ఆటోడ్రైవర్ బదులిస్తూ... ఇంజిన్ మార్చడంపై తనకు అవగాహన లేదని, కానీ కొత్త ఎలక్ట్రిక్ ఆటో కొనాలంటే మిగతా..2లో

త్వరలో రైతు భరోసా ప్రారంభిస్తాం

# రేవంత్ రెడ్డి హామీ



రుణమాఫీ సాధ్యం కాదని కొంతమంది వక్రభాష్యం చెప్పారని ఆగ్రహం

హైదరాబాద్: వరంగల్ డిక్లరేషన్ అమలులో భాగంగా తాము ఇప్పటికే రుణమాఫీ చేస్తున్నామని, త్వరలో రైతు భరోసా పథకాన్ని కూడా ప్రారంభిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీ సాధ్యం కాదని కొంతమంది వక్రభాష్యం చెప్పారని, కానీ తాము అమలు చేసి చూపించామన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి చూపిస్తున్నామన్నారు. ఈ ఏడాది నుంచి ఫసల్‌బీమాలో చేరాలని నిర్ణయించామన్నారు. గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మిగతా..2లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్స సత్యనారాయణ ఏకగ్రీవం..!



విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్స సత్యనారాయణ ఎన్నిక ఏకగ్రీవం అవ్వనుంది. అయితే ఈ ఎన్నికల నుండి ఇప్పటికే అధికారంలో ఉన్న టీడీపీ తప్పుకుంది. సరైన బలం లేకవడంతోనే టీడీపీ ఈ నిర్ణయం తీసుకుంది అనే వార్తలు వచ్చాయి. మిగతా..2లో

# నెహ్రూ, ఇందిరాగాంధీ తర్వాత ఆ ఘనత సాధించిన ప్రధానిగా మోదీ

- వరుసగా 11సార్లు ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన మోదీ
- జవహర్‌లాల్ నెహ్రూ 17 సార్లు, ఇందిరాగాంధీ 16 సార్లు జెండా ఆవిష్కరణ
- ప్రధానులుగా ఒక్కసారీ అవకాశం పొందలేకపోయిన గుల్జారీలాల్ నందా, చంద్రశేఖర్
- ప్రధానిగా తన రికార్డును తానే బద్దలుకొట్టిన మోదీ
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మోదీ సుదీర్ఘ ప్రసంగం
- 98 నిమిషాల పాటు కొనసాగిన స్పీచ్
- గతంలో 72 నిమిషాల పాటు ప్రసంగించిన నెహ్రూ



ఢిల్లీ: స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా చారిత్రక ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అత్యంత అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. ఎర్రకోటపై వరుసగా 11వ సారి జెండా ఎగురవేసిన మూడో ప్రధానిగా రికార్డులకెక్కారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 1947 నుంచి 1964 మధ్య 17 సార్లు ఎర్రకోటపై జెండా ఎగురవేశారు. ఆ తర్వాత ఇందిరాగాంధీ 16 సార్లు ఆ ఘనత సాధించారు. మోదీ 11 సార్లు ఎర్రకోటపై జెండాను ఆవిష్కరించి అత్యధికసార్లు మువ్వన్నెల జెండాను ఎగురవేసిన మూడో ప్రధానిగా రికార్డులకెక్కారు. మిగతా..2లో

## రుషికొండ ప్యాలెస్ ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి

రుషికొండ ప్యాలెస్ ని ఏమి చేయాలన్నది టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఇప్పటికీ అర్థం కావడం లేదు

ఒకటి రెండు కాన్ఫరెన్స్ హాల్స్ ఉన్నాయి కానీ మిగిలినవి విడిది కోసం ఏర్పాటు చేసినట్లుగానే డిజైన్



అమరావతి: విశాఖలో భీమిలీ వైపు ఉన్న బీచ్ రోడ్డులో గత వైసీపీ ప్రభుత్వం అయిదు వందల కోట్లతో నిర్మించిన రుషికొండ ప్యాలెస్ ని ఏమి చేయా లన్నది టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఇప్పటికీ అర్థం కావడం లేదు. దానికి రిసార్ట్ గా వాడు కుం దామా అంటే అది నివాస భవనం మాదిరిగా నిర్మించారు. పోనీ సదస్సులు సమావేశాలకు విని యోగిద్దామా మిగతా..2లో




## 'ఆమె' బాడీలో 150మిల్లీ గ్రాముల వీర్యం!

వైద్యురాలిపై గ్యాంగ్ రేప్ జరిగిందా?

# అన్ని సేవలూ ఒకే యాప్‌లో..

## చంద్రబాబు సరికొత్త ఆలోచన..



అమరావతి : ఏపీ స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలపై సచివాలయంలో సమీక్షించిన చంద్రబాబు.. అధికారులకు పలు సూచనలు చేశారు. ఐటీ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలన్న చంద్రబాబు.. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో ఏపీని దేశంలోనే నంబర్ వన్ చేయాలని సూచించారు. అలాగే పౌరులకు అన్ని

- ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో ఏపీని దేశంలోనే నంబర్ వన్ చేయాలి
- ఏపీ స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి
- రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీ, టెస్టింగ్ పార్కు ఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలి
- ఐటీ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలి



పౌరసేవలు ఒకేచోట అందించేలా యాప్ తీసుకురావాలని.. ఈ తరహా అప్లికేషన్‌కు అధికారులు రూపకల్పన చేయాలని చంద్రబాబు ఆదేశించారు. పాలనలో తన మార్కు చూపిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పౌరులకు అందించే సేవలను అన్నింటిని కలిపి ఒక యాప్ రూపంలో తీసుకువచ్చేందుకు ఆలోచనలు చేస్తున్నారు. ఈ మేరకు ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖపై నిర్వహించిన మిగతా..2లో



## అన్న క్యాంటీన్లకు భువనేశ్వరి కోటి విరాళం!

ఉండవల్లి : ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుంచి ప్రారంభంకానున్న అన్నక్యాంటీన్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి విరాళం అందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున కోటి రూపాయల విరాళాన్ని ప్రభుత్వానికి అందించారు. ఈ మేరకు కోటి రూపాయల చెక్కును ఉండవల్లి నివాసంలో మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు మిగతా..2లో

1930 జనవరి చివరి వారంను

# "పూర్ణ స్వరాజ్"




## ఆగస్ట్ 15 తేదీ వెనుక చాలామందికి తెలియని నిజం!

అమరావతి :ప్రస్తుతం భారతదేశం ఎన్నో మతాలకు నిలయం. ఎక్కడినుండో వచ్చిన వారిని అక్కున చేర్చుకుంటుంది. శరణార్థులకు భరోసా ఇస్తుంది, విదేశీ కంపెనీలకు వ్యాపార సామ్రాజ్యాలు విస్తరించుకోవడానికి వేదిక ఇచ్చింది, పొరుగువారిని ప్రేమించాలి అనే మాటను పాటిస్తుంది. అయితే ప్రపంచదేశాలతో అభివృద్ధి కోసం పరుగులు పెడుతున్న భారతదేశం ఒకప్పుడు బానిసగా మారి ఉక్కు పిడికిళ్లలో చిక్కుకుని ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడి చివరికి ప్రాణత్యాగాలు చేసి తన స్వేచ్ఛను సంపాదించుకుంది.గత రెండు సంవత్సరాలుగా కోవిడ్ మహమ్మారి కారణంగా స్వాతంత్ర్య సంబరాలను

## ఏపీలో సంచలనం.. 16 మంది ఐపీఎస్‌లకు మెమోలు జారీ

అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక భారీ స్థాయిలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు బదిలీలు తప్పలేదు. చాలామంది ఐపీఎస్ అధికారులను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. తాజాగా, వెయిటింగ్ లో ఉండి, 'హెడ్ క్వార్టర్స్' కు అందుబాటులో లేని కొందరు ఐపీఎస్ అధికారులకు డీజీపీ మెమోలు జారీ చేశారు. ప్రతి రోజూ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని డీజీపీ ఆదేశించారు. మెమోలు అందుకున్న వారిలో పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్ కుమార్, కొల్లి రఘురామిరెడ్డి, సంజయ్, కాంతి రాణా టాటా, పరమేశ్వర్ రెడ్డి, జాషువా, కృష్ణకాంత్ పటేల్, పాలరాజు, విశాల్ గున్ని, విజయరావు, రిషాంత్ రెడ్డి, రఘువీరారెడ్డి, అమ్మిరెడ్డి ఉన్నారు. వీరంతా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు డీజీపీ ఆఫీసులోనే ఉండాలని ఆదేశించారు. విధులు ముగిశాక అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకం చేసి వెళ్లాలని స్పష్టం చేశారు.

ఆకే రవికృష్ణకు పోస్టింగ్

కేంద్ర డిప్యుటేషన్ నుంచి ఏపీకి తిరిగొచ్చిన సీనియర్ ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణకు పోస్టింగ్ ఇచ్చారు. ఆకే రవికృష్ణను పోలీస్ ఆర్గనైజేషన్ ఐజీగా నియమించారు. యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ బాధ్యతలు కూడా అప్పగించారు.

## మధ్యంతర బెయిల్ ఇవ్వలేం: కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

ఢిల్లీ: మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఢిల్లీ సీఎం పిటిషన్‌పై సీబీఐ నోటీసులు కూడా ఇచ్చింది. ఆగస్టు 23వ తేదీలోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర దర్యాప్తు సంస్థను ఆదేశించింది. తదుపరి విచారణను 23వ తేదీకి వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

అత్యవసరంగా విచారించాలంటూ విజ్ఞప్తి

కేజ్రీవాల్ పిటిషన్‌ను వెంటనే విచారించాలన్న ఆయన తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ 'అత్యవసర అభ్యర్థన'ను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఈ సందర్భంగా మనుసింఘ్వీ మాట్లాడుతూ... మనీలాండరింగ్ కింద కేజ్రీవాల్ జైల్లో ఉన్న సమయంలోనే సీబీఐ అరెస్ట్ చేసిందని తెలిపారు. కేజ్రీవాల్ ఆరోగ్య కారణాల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. అయితే 'ఎలాంటి మధ్యంతర ఉపశమనం ఇవ్వలేమ'ని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతకుముందు, ఆగస్టు 5న కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. ఆయన అరెస్ట్ చట్టబద్ధమేనంటూ తీర్పు చెప్పింది. సీబీఐ కేసులో ట్రయల్ కోర్టులో బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కేజ్రీవాల్‌కు సూచించింది. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా సాక్ష్యాలు సేకరించిన తర్వాతే అరెస్ట్ జరిగిందని అభిప్రాయపడింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్స సత్యనారాయణ ఏకగ్రీవం..!

మొదటి పేజి తరువాయి

అయితే ఈ ఎన్నికలకు వైసీపీ నుండి బొత్స సత్యనారాయణ నామినేషన్ వేయగా.. ఎవరు ఊహించని విధంగా స్వతంత్ర అభ్యర్థి గా షేక్ షఫీ నామినేషన్ వేశారు. దాంతో ఎన్నిక అనివార్యం అయ్యింది.కానీ పోటీలో టీడీపీ లేకపోవడంతో బొత్స సత్యనారాయణ విజయం ఖాయం అని అందరూ అనుకున్నారు. కానీ తాజాగా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన షేక్ షఫీ తన నామినేషన్ ను ఉపసంహరించుకున్నాడు. దీంతో బొత్స సత్యనారాయణ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. అయితే ఎల్లుండి బొత్స ఎమ్మెల్సీ ఎన్నికను అధికారికంగా ప్రకటించనున్నారు. అయితే స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన షేక్ షఫీ ఎందుకు తన నామినేషన్ వెన్నకి తీసుకున్నారు అనేది ప్రస్తుతం చర్చగా మారింది.

## అన్న క్యాంటీన్లకు భువనేశ్వరి కోటి విరాళం!

మొదటి పేజి తరువాయి

నారాయణకు అందించారు. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్నక్యాంటీన్ల కార్యక్రమం ఎంతో గొప్ప కార్యక్రమం అని ఈ సందర్భంగా భువనేశ్వరి అన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనేది స్వర్గీయ ఎన్టీఆర్ నినాదమని ఆమె గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదల ఆకలి తీర్చడానికి తలపెట్టిన ఈ కార్యక్రమానికి తన వంతు మద్ధతుగా ఉండాలనే ఉద్దేశ్యంతో విరాళం అందించినట్లు పేర్కొన్నారు. ఐదు రూపాయలకే కడుపు నింపడం అనేది ఎంతో గొప్ప కార్యక్రమం అని, పేదలకు, రోజు కూలీలకు, కార్మికులకు ఈ అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడతాయని భువనేశ్వరి అభిప్రాయపడ్డారు. పేదల జీవన ప్రమాణాలు పెరిగేలా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వానికి భువనేశ్వరి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఎన్ని సంక్షేమ పథకాలున్నా పేదల కడుపు నింపే అన్నక్యాంటీన్ లాంటి కార్యక్రమం మహెూన్నతమైనది అన్నారు. పేదల సేవలో మరిన్ని మంచి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని భువనేశ్వరి ఆకాంక్షించారు.

## ఎన్నికల తర్వాత పవన్ కళ్యాణ్ పవర్ స్టార్ అయ్యారు..!

మొదటి పేజి తరువాయి

మాజీ ముఖ్యమంత్రి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అయితే 14 ఏళ్ళు సీఎంగా చేసిన అనుభవం చంద్రబాబుకి కలిసి వచ్చే అంశం. నేను మాజీ ముఖ్యమంత్రిగా ప్రభుత్వానికి వ్యక్తిగతంగా సూచనలు ఇస్తాను. అమరావతి, పోలవరంకు కేంద్రం సహకరిస్తుంది. కాబట్టి పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి అని అన్నారు.ఒడిస్సా, ఛత్తీస్గఢ్ తో పోలవరంకు ఉన్న అంతరాష్ట్ర సమస్యలుపరిష్కరించుకోవాలి. ఎన్నికల ముందు సినిమాల్లో హిట్స్ లేక పవన్ కళ్యాణ్ స్ట్రగ్లింగ్ స్టార్ గా ఉండేవారు. కానీ ఎన్నికల తర్వాత పవన్ కళ్యాణ్ పవర్ స్టార్ అయ్యారుఅని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి 92,000 కోట్ల అప్పులు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి కూడా అంతగా ఏం బాలేదు అని నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## మెట్ల మార్గంలో తిరుమలకు మహేశ్‌బాబు ఫ్యామిలీ

మొదటి పేజి తరువాయి

వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి స్వామివారి సేవలో పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం గర్భాలయంలో స్వామి వారిని దర్శించుకున్న వరుణ్ తేజ్ దంపతులు మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం తర్వాత వరుణ్ తేజ్ దంపతులకు రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.తిరుమల శ్రీవారిని సినీ నటి జాన్వీ కపూర్ మంగళవారం దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆమె స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు జాన్వీకి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం జాన్వీకి రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.సర్వదర్శనానికి 18 గంటలు: శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులకు 18 గంటలు సమయం పడుతోంది. శ్రీవారి సర్వదర్శనానికి 31 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. మంగళవారం శ్రీవారిని 73,246 మంది భక్తులు దర్శించుకున్నారు. మంగళవారం శ్రీవారికి 28,133 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. తిరుమలలో మంగళవారం శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.35 కోట్లు వచ్చింది.మూడు రోజులపాటు పవిత్రోత్సవాలు: శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా మూడు రోజులపాటు పవిత్రోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. గురువారం ఉ.9 నుంచి ఉ. 11 వరకు ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం జరగనుంది. అంకురార్పణ కారణంగా ఇవాళ సహస్రదీపాలంకార సేవను రద్దు చేశారు పవిత్రోత్సవాలు ముగిసేవరకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పవిత్రోత్సవాలు ముగిసేవరకు ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు చేసినట్లు వెల్లడించారు.

## కోల్‌కతా ట్రెయినీ వైద్యురాలి ఘటనపై రాహుల్ తొలి స్పందనిదే..



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా ట్రెయినీ వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటనపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ బుధవారంనాడు తొలిసారి స్పందించారు. ఈ ఘటనతో వైద్య వృత్తిలో ఉన్నవారితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న మహిళల్లో అభద్రతా భావం పెరుగుతోందని అన్నారు. ట్రెయినీ వైద్యురాలి అత్యాచారం కేసుపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరు, విద్యా, వైద్య సంస్థల్లో తీసుకుంటున్న భద్రతా చర్యలు ప్రశ్నార్థకమవుతున్నాయని అన్నారు. "కోల్‌కతాలో ఓ జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య ఘటన యావద్దేశాన్ని షాక్‌కు గురిచేసింది. ఈ అత్యంత కిరాతక, అమానవీయ చర్య వెనుక వాస్తవాలు వెలికి రావాలి. డాక్టర్స్ కమ్యూనిటీలోనూ, మహిళలల్లోనూ ఒకరకమైన అభద్రతా వాతావరణం నెలకొంది" అని రాహుల్ విమర్శించారు. నిందితులను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయని, ఆసుపత్రులు, స్థానిక యంత్రాగంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని చెప్పారు. మెడికల్ కాలేజీలు వంటి ప్రాంతాల్లోనే వైద్యులకు రక్షణ లేకపోతే బయట చదువుల కోసం తమ ఆడపిల్లలను తల్లిదండ్రులు ఎలా పంపుతారని ఆయన ప్రశ్నించారు. నిర్భయ కేసు తర్వాత కఠిన చట్టాలు అమల్లోకి తెచ్చినప్పటికీ ఇలాంటి ఘోరమైన నేరాలను అరికట్టడంలో విఫలమవుతుండటం తనను ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. మహిళలపై పెరుగుతున్న హింసాత్మక ఘటనలను నివారించేందుకు దేశవ్యాప్త చర్చ, సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. హత్రాస్ నుంచి ఉన్నావో వరకూ, కథువా నుంచి కోల్‌కతా వరకూ మహిళలపై దాడుల ఘటనలు పెరుగుతూ పోతుండటంపై అన్ని రాజకీయ పార్టీలు, సమాజంలోని ప్రతి వర్గం సీరియస్‌గా చర్చించి, సమగ్ర చర్యలు తీసుకోవాలని రాహుల్ విజ్ఞప్తి చేశారు.

# రుషికొండ ప్యాలెస్ ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి

మొదటి పేజి తరువాయి

దానికి రిసార్ట్స్ గా వాడుకుందామా అంటే అది నివాస భవనం మాదిరిగా నిర్మించారు. పోనీ సదస్సులు సమావేశాలకు వినియోగిద్దామా అంటే అందులో ఒకటి రెండు కాన్ఫరెన్స్ హాల్స్ ఉన్నాయి కానీ మిగిలినవి విడిది కోసం ఏర్పాటు చేసినట్లుగానే డిజైన్ చేశారు. ఈ నేపధ్యంలో హెూటల్స్ ఇతర బిజినెస్ సెక్టార్ కి అద్దెకి ఇవ్వాలని చూసినా దానికి ఏ మేరకు సరిపోతుంది అన్నది చూడాల్సి ఉంది. ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి రెండు నెలలు పై దాటింది కానీ రుషికొండ విషయంలో మాత్రం ఈ రోజుకీ ఒక నిర్ణయం తీసుకో లేకపోతోంది. ఇదిలా ఉండగా ఏపీ టూరిజం మీద చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మరోసారి రుషికొండ ప్యాలెస్ ప్రస్తావన వచ్చింది. రుషికొండ ప్యాలెస్ ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి అన్నది ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. అయిదు వందల కోట్లతో రుషికొండ వద్ద ప్యాలెస్ ని గత ప్రభుత్వం నిర్మించిందని దానిని ముఖ్యమంత్రి నివాసం కోసం నిర్మించిందని అన్నారు. అందులో సగం బడ్జెట్ ని అయినా టూరిజం శాఖకు కేటాయించక పోవడం దారుణం అన్నారు. అయినా రుషికొండ ప్యాలెస్ ని ఎలా ఉపయోగిం చుకోవాలి అన్నది ఆలోచిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో అందరి సూచనలు ఆలోచనలు పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి



చంద్రబాబు అన్నారు. అంటే రుషికొండ ప్యాలెస్ ని టూరిజం ప్లేస్ గానే చూడాలన్నది ప్రభుత్వం ఆలోచనగా చెబుతున్నారు. దాంతో మరి కొద్ది రోజులలో ఆ విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అంటున్నారు. మరో వైపు చూస్తే ఏపీలో టూరిజం రంగం వైసీపీ హయాంలో పూర్తిగా దెబ్బ తిన్నదని చంద్రబాబు విమర్శించారు. కరోనా కంటే కూడా గత ప్రభుత్వం అసమర్థత కారణంగానే టూరిజం రంగానికి నష్టం వాటిల్లింది అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం వైఖరి కారణంగా టీడీపీ అప్పట్లో చేసుకున్న కీలక టూరిజం ఒప్పందాలు అన్నీ కూడా వెనక్కి పోయాయని ఆయన ఆరోపించారు. ఈ రోజుకీ ఏపీలో టూరిజంలో ఆశించిన స్థాయిలో కొత్తగా పెట్టుబడులు రాలేదంటే అది గత ప్రభుత్వం నిర్వాకమే అని మండిపడ్డారు. ఇక తమ ప్రభుత హయంలో కాంఫౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్ అన్నది 20.6 శాతం వృద్ధి ఉంటే వైసీపీ ఏలుబడిలో అది కాస్తా 3.3 శాతానికి పడిపోయిందని అన్నారు. అంతే కాదు తమ ప్రభుత్వం అప్పట్లో ఏపీ పర్యాటక శాఖ అభివృద్ధి కోసం 880 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని అదే వైసీపీ ప్రభుత్వం చూస్తే

**కేవలం 213 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందని అన్నారు.**

తాము అప్పట్లో పెట్టుబడుల కోసం 190 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటే దాని ద్వారా 1,939 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తద్వారా 10,573మందికి ఉద్యోగాలు వచ్చాయని చంద్రబాబు గుర్తు చేశారు. అదే గత ప్రభుత్వం 117 ఒప్పందాలు చేసుకుంటే కేవలం 3 ప్రాజెక్టులు మాత్రమే కార్యరూపం దాల్చాయన్నారు. ఇలా వైసీపీ అన్ని విధాలుగానూ టూరిజం శాఖను భ్రష్టు పట్టించింది అని అన్నారు. టూరిజం అభివృద్ధి అనేది సామాన్య ప్రజలకు ఉపాధి కల్పనలో అత్యంత కీలకమైనదని బాబు అన్నారు అలాంటి ప్రాధాన్యతా కూడా రంగాన్నిగత వైసీపీ పాలకులు పూర్తిగా చేశారని చంద్రబాబు ఆక్షే నిర్వీర్యంపించడం విశేషం. రానున్న రోజుల్లో టూరిజం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందిస్తామని ఏపీని టూరిజం హబ్ గా మారుస్తామని ఆయన చెప్పుకొచ్చారు. మొత్తానికి ఒక్కో రంగం మీద చంద్రబాబు సమీక్ష చేస్తూ వైసీపీ చేసింది శూన్యమని తేలుస్తున్నారు. మరి దానికి టూరిజం మంత్రులుగా చేసిన అవంతి శ్రీనివాస్ ఆర్కే రోజాలే జవాబు ఇవ్వాల్సి ఉంటుందేమో.

# 1930 జనవరి చివరి వారంను "పూర్ణ స్వరాజ్"

ఘనంగా జరుపుకున్న దాఖలాలు లేవు. ఈసారి మాత్రం దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన సందర్భంగా దేశం యావత్తు ఘనంగా వజ్రోత్సవాలు జరుపుకోవడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అజాదీ కా అమృత్ మహెూత్సవ్ పేరిట భారత ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటికే దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎర్రకోట మీద భారతీయ జండాను ఎగురవేసి భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రకటించే ప్రధానమంత్రుల ఆలోచనల్లో నాటి జవాహర్ లాల్ నెహ్రూ నుండి నేటి ప్రధాని మోడీ వరకు అందరూ ఆగస్టు 15న కాకుండా జనవరి 26 నే స్వతంత్ర్య దినోత్సవాన్ని ప్రకటించే ఉద్దేశంలోనూ, అదే అసలైన స్వాతంత్ర్య దినమని భావిస్తారట. అయితే దీని వెనుక కారణం ఏమిటనేది పరిశీలిస్తే.జవహర్ లాల్ నెహ్రూ తన తండ్రి మోతీలాల్ నెహ్రూ నుండి భారతజాతీయ కాంగ్రెస్ బాధ్యతలను స్వీకరించారు. మోతీలాల్ నెహ్రూకు డొమినియన్ హెూదా పట్ల ఆసక్తి ఉండేది. అయితే 40 సంవత్సరాల జవహర్ లాల్ నెహ్రూకు అది నచ్చలేదు ఆయన దాన్ని సున్నితంగా తిరస్కరించారు. బ్రిటిష్ పాలన నుండి పూర్తిగా విడిపోవాలని ప్రతిపాదించారు. అప్పటి జాతీయ కాంగ్రెస్ సభ్యులయిన బాలగంగాధర్ తిలక్, సుభాష్ చంద్రబోస్, అరబిందో మరియు బిపిన్ చంద్ర పాల్ వంటి ఇతర కాంగ్రెస్ నాయకులు ఆయనకు మద్దతు ఇచ్చారు. ఆ ప్రతిపాదన కాస్తా భారతదేశ స్వతంత్ర్యాన్ని కోరుతూ డిమాండ్ గా ఏర్పడింది. ఆ తీర్మానం ఆమోదించబడిన కారణంగా 1930 జనవరి చివరి వారంను "పూర్ణ స్వరాజ్" గా నిర్ణయించింది.దీని ఆధారంగానే జనవరి 26 న




స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ భారతీయులను కోరింది. అంతకు ముందు 1929, డిసెంబర్ లో లాహెూర్ లో రావి ఒడ్డున జాతీయ జెండాను ఎగురవేసిన సందర్భంగా "కాంగ్రెస్ అత్యంత కీలకమైన సమావేశం ఏర్పాటు చేయబోతోంది, స్వాతంత్ర్యం కోసం పోరాడండి" అని పిలుపునిచ్చింది. అప్పటి నుండి భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 26 నే స్వతంత్రంగా జరుపుకునేవారు.అనేక సంవత్సరాల పోరాటం తరువాత బ్రిటిష్ వారు భారతదేశం మీద తమ ఆధిపత్యాన్ని వదులుకోవలసి వచ్చింది. అప్పుడు భారతదేశానికి చివరి బ్రిటిష్ గవర్నర్ గా లార్డ్ మౌంట్ బాటన్ ఉండేవారు. జూన్ 30, 1948 నాటికి భారతదేశానికి అధికారం బదిలీచేయాలని అతనికి ఆదేశాలు వచ్చాయి. అయితే అది ఆలస్యమవుతుందని, పట్టులో ఉన్న భారతదేశ పోరాటాన్ని ఎక్కడ నీరుగారుస్తారో అని భారతదేశ సమరయోధులకు ఈ తతంగం నచ్చలేదు. భారత జాతీయ కాంగ్రెస్ వారు కూడా దానికి అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ ఒత్తిడుల కారణంగా మౌంట్ బాటన్ బ్రిటిష్ వారికి ఇంత ఆలస్యం చేయడం వల్ల రక్తపాతం, అల్లర్లు పెరుగుతాయని సూచించాడు.

ఆగస్ట్ 15 తేదీ వెనుక తిరకాసు!!

రెండవప్రపంచం యుద్ధంలో జపాన్ లొంగిపోయింది. అది కూడా ఆగస్ట్ 15 వ తేదీన లొంగిపోయిన కారణంగా అదేరోజును తాను భారతదేశానికి స్వతంత్ర్యాన్ని ప్రకటించడంలో నిర్ణయించుకున్నట్టు మౌంట్ బాటన్ తన మాటలలో వ్యక్తం చేశారు. అదికూడా మొదట ఆగస్ట్ లేదా సెప్టెంబర్ అనే ఆలోచనలో ఉన్నా కేవలం జపాన్ ప్రపంచ యుద్ధంలో లొంగిపోయి రెండవ వార్షికోత్సవం జరుపుకుంటున్న కారణంగా దానికే మౌంట్ బాటన్ మొగ్గుచూపారు. అంటే భారతదేశం విషయంలో తాము ఓడిపోయినా భారతీయులకు ఇచ్చిన స్వాతంత్ర్య దినోత్సవ తేదీ విషయంలో తమ విజయాన్ని వ్యక్తం చేసుకున్నారు. బహుశా ఇదొక పైశాచిక ఆనందం కావచ్చు. భారతీయ ప్రజలకు కేవలం స్వేచ్ఛ దొరికిందనే ఆనందంలో ఇలాంటి విషయాలు తెలియకపోవచ్చు. దీనివల్ల భారతీయులకు నష్టమైతే ఏమి లేదు. కానీ తమ ఓటమిలో కూడా తమదే పైచేయి అనిపించుకున్న ఈ బ్రిటిషు వారి ఆలోచన తెలిస్తే మాత్రం అందరూ ఆగస్టును కాదని జనవరికే జైకొడతారేమో!!

## అన్ని సేవలూ ఒకే యాప్‌లో..



సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. పౌరులకు అవసరమైన వివిధ రకాల సేవలను అందించేందుకు యాప్ రూపకల్పన చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఇప్పటికే టాటా సంస్థ ఈ విషయంలో ప్రత్యేక యాప్ రూపొందించిన విషయాన్ని గుర్తుచేసిన చంద్రబాబు.. ఈ యాప్ కొంతవరకూ మెరుగైన సేవలు అందిస్తోందని అభిప్రాయపడ్డారు. ఏపీ ప్రభుత్వం తరుపున కూడా ఇదే తరహాలో యాప్ రూపకల్పనకు కసరత్తు చేయాలని సూచించారు.మరోవైపు ఏపీలో రిలయన్స్ సంస్థ ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ వర్సిటీ, ఎస్ఆర్ఎం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు చంద్రబాబు చెప్పారు. అలాగే సైబర్ సెక్యూరిటికి సంబంధించి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడ, ఏమూల ఏ చిన్న ఘటన జరిగినా తెలిసే విధంగా.. సీసీ కెమెరాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీని స్టార్టప్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న చంద్రబాబు.. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ రంగంలో ఏపీ నంబర్ వన్ కావాలని.. ఆ రకంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రస్తుతం ఐటీ కంపెనీల దృష్టి టైర్ 2 నగరాలపై పడిందన్న చంద్రబాబు.. ద్వితీయ శ్రేణి నగరాల్లో విస్తరించేందుకు ఐటీ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. ఈ అవకాశాన్ని ఆధారంగా చేసుకుని ఐటీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చేలా ప్రయత్నాలు సాగించాలని ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌కు సూచించారు. ఇక విశాఖపట్నం ఐఐఎం, తిరుపతి ఐఐటీ, ఇతర ఎడ్యుకేషన్ సంస్థల సహకారంతో దేశంలో ఉత్తమ విధానాలను అనుసరిస్తున్న అంకుర పరిశ్రమలను గుర్తించి వాటిని రాష్ట్రానికి తీసుకొచ్చే ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీ, టెస్టింగ్ పార్కు ఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్‌తో పాటుగా సీఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీ ఫైబర్ నెట్ ఎండి దినేశ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 'ఆమె' బాడీలో 150మిల్లీ గ్రాముల వీర్యం!

కలకత్తా : కోల్‌కతా ఆర్ జీ కార్ ప్రభుత్వాస్పత్రిలో హత్యకు గురైన జూనియర్ డాక్టర్‌పై సామూహిక అత్యాచారం జరిగినట్లు మృతురాలి తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు కలకత్తా హైకోర్టుకు వారు తెలిపినట్లు సమాచారం. ఆమె శరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం ఉన్నట్లు శవపరీక్షలో తేలిందని, అందువల్ల ఒకరి కంటే ఎక్కువ మందే లైంగిక దాడికి పాల్పడి ఉంటారని ఆరోపించారు.గొంతు నులిమి చంపినట్లు పోస్టుమార్టం నివేదికలో ఉండటమే కాకుండా లైంగికదాడి జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నట్లు మృతురాలి తల్లిదండ్రులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. రెండు చెవులతోపాటు పెదవులపైన కూడా గాయాలు ఉన్నాయని చెప్పారు. మెడపై కొరికిన గాయాలు దాడి తీవ్రతను చాటుతున్నాయని తెలిపారు. అయితే తమ కుమార్తెపై సామూహిక హత్యాచారం జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ మిగతావారిని అరెస్ట్ చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మృతురాలి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచార కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ- సీబీఐ విచారణ ప్రారంభించింది. భారత న్యాయసంహిత ప్రకారం వివిధ సెక్షన్ల కింద ఎఫ్‌ఆర్‌ఐ నమోదు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దిల్లీ నుంచి వైద్యులు, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన సీబీఐ బృందం కోల్‌కతా వెళ్లింది. సీబీఐ అధికారులు 3 బృందాలుగా ఏర్పడి ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.ఒక బృందం ఆర్‌జీ కార్ ఆస్పత్రిని సందర్శించి ఘటన జరిగిన రోజురాత్రి విధుల్లో ఉన్న డాక్టర్లు, సాక్ష్యులను కలిసి మాట్లాడింది. మృతురాలితోపాటు ఆరోజు విధుల్లో ఉన్న వైద్యుల కాల్ లిస్టు తీసుకున్నారు. రెండోబృందం ఈ కేసులో అరెస్టయిన సివిల్ వాలంటీర్ సంజయ్ రాయ్‌ను స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి ఎఫ్‌ఆర్‌ఐను సమర్పించింది. నిందితుడిని కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేసింది. మూడో బృందం ఈ కేసును దర్యాప్తు చేస్తున్న బంగాల్ పోలీసులతో సమన్వయం చేయనుంది.

కుటుంబానికి అండగా ఉంటామన్న రాహుల్ గాంధీ

కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ వైద్య కళాశాల ఆసుపత్రి జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనలో బాధితురాలికి న్యాయం చేయడానికి బదులు నిందితుడిని కాపాడే ప్రయత్నం జరుగుతోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. వైద్యురాలిపై హత్యాచార ఘటన యావత్‌దేశం ఉలిక్కిపడేలా చేసిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ ఘటనలో బాధితురాలికి న్యాయం చేయడానికి బదులు నిందితుడిని రక్షించే ప్రయత్నం చేస్తున్న ఆసుపత్రి, స్థానిక పరిపాలన యంత్రాంగం తీరు అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని మండిపడ్డారు. నిర్భయ కేసు తర్వాత చేసిన కఠిన చట్టాలు కూడా ఇలాంటి నేరాలను అరికట్టడంలో ఎందుకు విఫలమయ్యాయని రాహుల్ ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని వారికి న్యాయం జరగాలని కోరారు. దోషులకు కఠిన శిక్ష పడాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

## కలెక్టర్లు అల్ రౌండర్లుగా తయారవ్వాలి

మొదటి పేజి తరువాయి



రూ.3 లక్షలు ఖర్చవుతుందని తెలిపాడు. సభలో కూర్చున్న కొందరు... ఆ ఇంజిన్ స్థానంలో ఎలక్ట్రిక్ ఇంజిన్ ను ఏర్పాటు చేయవచ్చు అని తెలిపారు. దాంతో చంద్రబాబు "కలెక్టర్" అని పిలిచారు. జిల్లా కలెక్టర్ వేదికపైకి రాగానే... "కలెక్టర్లు ఆల్ రౌండర్లుగా తయారవ్వాలి... ఇలాంటి విషయాల్లో కూడా పరిజ్ఞానం పెంచుకోవాలి" అని సూచించారు. దాంతో సభలో నవ్వులు విరబూశాయి. "డీజిల్ ఇంజిన్ స్థానంలో ఎలక్ట్రిక్ ఇంజిన్ ఏర్పాటు చేసుకుంటే ఖర్చు తగ్గి, ఆదాయం పెరుగుతుంది. నేను మొట్టమొదటగా ఈ విధానాన్ని నీ ఆటోతోనే ప్రారంభిస్తా. దాన్ని నువ్వు ఇంట్లోనే చార్జింగ్ పెట్టుకోవచ్చు. నువ్వొకసారి కలెక్టర్ ను కలువు... ఏం చేయాలో వారు దిశానిర్దేశం చేస్తాం... దాని ప్రకారం ముందుకెళదాం" అంటూ సీఎం చంద్రబాబు ఆ ఆటోడ్రైవర్ కు హామీ ఇచ్చారు. ఈ క్యాంటీన్లలో కేవలం రూ. 5కే టిఫిన్, లంచ్, డిన్నర్ దొరుకుతాయి. మరోవైపు అన్న క్యాంటీన్ల ప్రారంభం సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... ఎంతో మంది పేదలు తినడానికి తిండి లేక పస్తులు పడుకుంటున్న సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపుతున్నామనే సంతోషం తనకు ఉందని చెప్పారు. పేదలకు అన్నం పెట్టే ఈ మంచి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. తమ వంతుగా ప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరారు. అన్న క్యాంటీన్ బ్యాంకు ఖాతా వివరాలను వెల్లడించారు.

### అన్న క్యాంటీన్ బ్యాంకు ఖాతా వివరాలు:

బ్యాంకు - స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అకౌంట్ పేరు - అన్న క్యాంటీన్స్, అకౌంట్ నెంబర్ - 37818165097, IFSC - SBIN0020541 , బ్రాంచ్ - చంద్రమౌళి నగర్, గుంటూరు.

### ఏపీలో అన్న క్యాంటీన్లు ప్రారంభం... టిఫిన్, భోజనాల టైమింగ్స్ ఇవే!

అన్న క్యాంటీన్లలో రూ. 5కే టిఫిన్, భోజనాన్ని అందిస్తారు. నామమాత్రపు ధరతో పేదలు కడుపు నింపుకోవాలనే లక్ష్యంతో ఈ క్యాంటీన్లను నిర్వహిస్తున్నారు. ఈ క్యాంటీన్లలో మూడు పూటలా కలిపి ప్రతి రోజు 1.05 లక్షల మందికి ఆహారాన్ని సరఫరా చేయనున్నారు. ఉదయం 35 వేల మందికి అల్పాహారం, మధ్యాహ్నం 35 వేల మందికి భోజనం, రాత్రి మరో 35 వేల మందికి భోజనం అందించనున్నారు. ఉదయం 7.30 నుంచి 10 గంటల వరకు టిఫిన్ అందుబాటులో ఉంటుంది. మధ్యాహ్నం 12.30 నుంచి 3 గంటల వరకు భోజనాన్ని అందిస్తారు. రాత్రి 7.30 నుంచి 9 గంటల వరకు డిన్నర్ ఉంటుంది.

## నెహ్రూ, ఇందిరాగాంధీ తర్వాత ఆ ఘనత సాధించిన ప్రధానిగా మోదీ

మొదటి పేజి తరువాయి

నెహ్రూ వరుసగా 17 సార్లు జెండాను ఆవిష్కరించగా, ఇందిర మాత్రం 1966-1977, 1980-1984 మధ్య రెండు దఫాలుగా 16 సార్లు ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. మోదీ మాత్రం వరుసగా 11సార్లు జెండాను ఆవిష్కరించారు. మోదీ కంటే ముందు యూపీఏ ప్రభుత్వంలో మన్మోహన్‌సింగ్ 2004-2014 మధ్య పదిసార్లు వరుసగా జెండాను ఆవిష్కరించారు. గుల్జారీలాల్ నందా, చంద్రశేఖర్ ప్రధానమంత్రులుగా పనిచేసినప్పటికీ మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించే అవకాశం వారికి ఒక్కసారి కూడా రాలేదు. చంద్రశేఖర్ నవంబర్ 1990 నుంచి జూన్ 1991 వరకు ప్రధానిగా పనిచేశారు. గుల్జారీలాల్ నందా 1964లో మే 27 నుంచి జూన్ 9 వరకు ఒకసారి, ఆ తర్వాత 1966లో జనవరి 11 నుంచి అదే నెల 24 వరకు రెండోసారి ప్రధానమంత్రిగా ఉన్నారు. లాల్‌బహదూర్ శాస్త్రి, మొరార్జీ దేశాయ్ రెండేసి సార్లు జెండాను ఆవిష్కరించారు. వరుసగా మూడోసారి ప్రధాని బాధ్యతలను చేపట్టి రికార్డు పుటల్లోకెక్కిన మోదీ మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన ఏకధాటిగా 98 నిమిషాల పాటు ప్రసంగించారు. అంటే... ఆయన ప్రసంగం గంటన్నరకు పైగా కొనసాగింది. 2016లో ఆయన 96 నిమిషాల పాటు ప్రసంగించి అత్యధిక సమయం ప్రసంగించిన పీఎంగా ఘనత సాధించారు. ఇప్పుడు ఆయన రికార్డును ఆయనే అధిగమించారు. 1947 లో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 72 నిమిషాల పాటు ప్రసంగించారు. మోదీకి ముందువరకు నెహ్రూదే అత్యధిక సమయం ప్రసంగించిన రికార్డు. నెహ్రూకు మరో రికార్డు కూడా ఉంది. 1954లో అత్యల్పంగా 14 నిమిషాలు మాత్రమే ఆయన ప్రసంగించారు. 1966లో ఇందిరాగాంధీ కూడా 14 నిమిషాలు మాత్రమే ప్రసంగించారు.

## త్వరలో రైతు భరోసా ప్రారంభిస్తాం: రేవంత్ రెడ్డి హామీ

మొదటి పేజి తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఎందరో మహనీయుల త్యాగఫలమని ముఖ్యమంత్రి అన్నారు. అందెశ్రీ రాసిన గీతాన్ని తాము రాష్ట్ర గీతంగా ప్రకటించామని గుర్తు చేశారు. తమ సిద్ధాంతం గాంధేయవాదమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రూ.7 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దారుణంగా దెబ్బతీశారని ఆరోపించారు. పదేళ్లలోనే తెలంగాణ అప్పు పది రెట్లు పెరిగిందన్నారు. ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. తమ అమెరికా పర్యటనలో ప్రపంచబ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యామన్నారు. తక్కువ వడ్డీకే రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకునే అంశంపై తమ మధ్య సానుకూల చర్చలు జరిగాయన్నారు. పంచవర్ష ప్రణాళికలు రచించి, ఈ దేశానికి వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధి అన్నవి రెండు కళ్లు అని నమ్మి ఆ దిశగా అడుగులు వేయించిన దార్శనికుడు నెహ్రూ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ప్రాజెక్టులు కట్టిందన్నారు. బీహెచ్‌ఈఎల్, ఈసీఐఎల్, ఐడీపీఎల్, మిథాని వంటి ఎన్నో ప్రభుత్వరంగ సంస్థలను నెలకొల్పామన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి ప్రతి పౌరుడికి అందుబాటులోకి తెచ్చిన ఘనత ఇందిరాగాంధీదే అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన హరిత విప్లవంతోనే ప్రపంచంలోనే అత్యధిక ఆహారధాన్యాల ఉత్పత్తి మన వద్ద జరుగుతోందన్నారు.

## శ్రీ శారద హై స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



తనకల్లు, (శుభోదయం న్యూస్): 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శ్రీ శారద విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కరస్పాండెంట్ సనత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. దేశ నాయకుల దేశ నాయకుల వేషాలను విద్యార్థులతో వేయించి ప్రధాన రహదారుల్లో ర్యాలీని నిర్వహించారు. శారీరక మానసిక ఉల్లాసం కోసం ఆటలు ఆడించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. తర్వాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్య క్రమాలు ఎందరినో ఆకట్టుకు న్నా యి. పాఠశాల కరస్పాండెంట్ శనత్ కుమార్ మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగఫలమే ఈరోజు మనం స్వాతంత్రంగా ఉండగలుగుతున్నామని ఆయన అన్నారు నేటి బాలలే రేపటి పౌరులని వారు మంచి మార్గాన నడిచి ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, మరియు ఉపాధ్యాయులు రవి శేఖర్ రెడ్డి, రవిబాబు, శ్రీనివాసులు, రవీంద్ర , సుజాత, రమామని, నూర్ మహమ్మద్, వ్యాయామ ఉపాధ్యాయుడు నజీర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థుల నడుమ రవికుమార్ పుట్టినరోజు వేడుకలు



తనకల్లు, (శుభోదయం న్యూస్): సంఘసంస్కర్త, శ్రేయోబి . లాషి, అజ్ఞాత శత్రువు, అందరికీ అందరికీ అందుబాటులో ఉండే రవికుమార్ పుట్టినరోజు వేడుకలు శ్రీ శారద హై స్కూల్ విద్యార్థుల మధ్యలో జరుపుకోవడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్ లను పంచిపెట్టారు. విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ శ్రీవాణి, ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు నజీర్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, గణిత ఉపాధ్యాయుడు రవీంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆక్స్ ఫర్డ్ స్కూల్లో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తనకల్లు, (శుభోదయం న్యూస్) : ములకలచెరువులోని ఆక్స్ ఫర్డ్ స్కూల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశ నాయకుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు చిత్రలేఖన పోటీలు మరియు ఆటలు ఆడించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు పూర్తి చేసుకుని, 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారు వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టారు అందులో భాగంగా హర్ ఘర్ తిరంగా అభయాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా దేశ ప్రజలందరూ ప్రతి ఒక్కరూ తమ తమ ఇండ్ల మీద జాతీయ జెండాను ఎగరవేయాలని కోరారు మరియు పిల్లలకు స్వాతంత్ర సమరయోధులు గురించి వివరించి దేశానికి వారు చేసిన త్యాగాలు మరవకుండా స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా దేశ అభివృద్ధి కొరకు మన వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, ప్రవీణ్ కుమార్, మురళి , మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్న బాలసముద్రం తెలుగుదేశం పార్టీ నాయకులు



తనకల్లు, (శుభోదయం న్యూస్) : సత్య సాయి జిల్లా తనకల్లు మండలం బాలసముద్రం పంచాయితీలో ఆగస్టు 15 వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా తొలిసారిగా మజీద్ నందు హిందూ ముస్లిమ్స్ కలుసుకొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ సర్పంచ్ జయమ్మ బుగిడే చంద్ర జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు సోంపాలెం నాగభూషణ ఎంపీటీసీ అమర్ క్లస్టర్ ఇంచార్జి మల్లికార్జున తెలుగు యువత అధ్యక్షుడు ప్రవీణ్ జనసేన మండల కన్వీనర్ కేవీ రమణ జిల్లా వాల్మీకి అధ్యక్షుడు అశోక్ జనసేన సీనియర్ నాయకులు పలవర శ్రీనివాసులు బాలకృష్ణ నవీన్ ఫయాజ్ పూజారి కిష్టన్న భూషణ నాయక్ గోవింద నాగరాజు రుపల నాయక్ షాకీర్ జిల్లు సమీ బాబా మస్తాన్ ఫక్రుదిన్ మహబూబ్ బాషా శ్రీనివాసులు వెంకటేశు గంగనప్ప గంగాద్రి వెంకటరమణ ధనంజయ మరియు పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది పలువురు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో 578 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన



తనకల్లు, (శుభోదయం న్యూస్) : 78వ స్వాతంత్ర్య దినోత్సవా న్ని పురస్కరించుకుని మండలంలోని కోక్కంటి క్రాస్ లో గల శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు గురువారం 578 అడుగుల భారీ మువ్వన్నెల జెండాను కొక్కంటి క్రాస్ పుర వీధుల్లో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ తలమర్ల పవన్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధులను స్మరించుకుంటూ వారి విలువలను వారి పోరాటాలకు ప్రతీకైన ఈ స్వాతంత్ర్య దినోత్సవం పిల్లల్లో స్ఫూర్తి నింపాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో మరింత గొప్పగా ఈ వేడుకలను జరుగుతామని ఆయన అన్నారు.

# ముత్యాలమ్మపాలెం గ్రామ సచివాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన....

## గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు

విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామ సచివాలయం లో గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు జాతీయ జెండా ను ఎగురవేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి నేటికీ 78 సంవత్సరాలు పూర్తి అవుతుంది అని అన్నారు. బ్రిటిష్ పరిపాలనలో ఎన్నో అవమానాలు, ఇబ్బందులు పడ్డాము, స్వాతంత్రం వచ్చిన తరువాత మనల్ని మనమే పరిపాలనించుకున్నాము, మన ప్రాంతాన్ని మనమే అభివృద్ధి చేసుకుంటున్నాము అంటూ ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజాప్రభుత్వం అధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 5 వేలు జనాభా దాటిన పంచాయతీలకి, 25 వేలు రూపాయలు జెండా పండుగ నిమిత్తం ఆటల పోటీలకు ,జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్నికి ప్రభుత్వం విడుదల చేసినంతగా ముఖ్యంగా డిప్యూటీ సీఎం ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ,ఈ ప్రజా ప్రభుత్వం లో స్దానిక శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ,అనకాపల్లి ఎంపి సీఎం రమేష్ బాబు నాయకత్వం లో ఈ గ్రామ పంచాయతీకి నిధులు విధులు అదికారాలు ,తీసుకొచ్చి గ్రామానికి అన్ని రకాల అభివృద్ధి



చెస్తామని అమె మాట్లాడారులిజడ్పిహెచ్ స్కూల్ ,ఎలిమెంటరీ స్కూల్ ల హెచ్ ఎంలు పిల్లలు చేత దేశ భక్తి పాటలు ,సంస్కృతి కార్యక్రమాలు , నాటకాలు ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరూ మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న ,ఎంపిటీసి అర్జిల్లి రవిదేవి ,వైస్ సర్పంచ్ సూరాడ పెంటయ్య,మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు , కార్యదర్శి రమేష్ ,సచివాలయం సిబ్బంది ,అంగన్‌వాడీ సిబ్బంది , స్కూల్ హెచ్ ఎంలు టీచర్స్ ఉమత్స్యకార నాయకులు కోవిరి పెద్ద ముత్యాలు ,రాయుడు , అర్జిల్లి కృష్ణ ,చిన్నారావు ,అర్జిల్లి అప్పలరాజు , నరేంద్ర ముత్యాలనాయుడు, చింతకాయల మహేష్,మైలపల్లి బంగారు రాజు, చింతకాయల రమణమూర్తి ,బాలు , కోవిరి నరేష్ , ఒలిశెట్టి తాతారావు ,ఒలిశెట్టి అప్పలరాజు కణితి చినసోమేష్ , సమ్మంగి అప్పలరాజు ,సమ్మంగి ముత్యాలు, తదితర నాయకులు ప్రజలు, పాల్గొన్నారు.

## మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

తనకల్లు, (శుభోదయం న్యూస్) : 78వ స్వాతంత్ర్య దినోత్సవం లోని మండలంలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలోనూ మరియు కార్యాలయాల్లోనూ మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సువర్ణమ్మ, ఎంపీడీవో ఆఫీసులో ఎంపీడీవో నూర్ అహ్మద్, పోలీస్ స్టేషన్లో ఎస్సై ధరణి బాబు, ఎమ్మార్సీలో ఎంఈఓ లలితమ్మ, పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి కృష్ణమూర్తి రెడ్డి జెండాను ఎగరవేశారు. కేజీబీవీ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్, జూనియర్ కాలేజీలో మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండా రెపరెపలాడింది.

## బొర్రమాంబ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన నాయకురాలు గొన్న రమాదేవి



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన గొన్నవానిపాలెం గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ గ్రామ అభివృద్ధి కమిటీ బొర్రమాంబ యూత్ సంయుక్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో ముందుగా జనసేన నాయకురాలు గొన్న రమాదేవి పాల్గొని కమిటీ అధ్యక్షులు గొన్న శ్రీనివాసరావు , కోశాధికారి ఇల్లపు శ్రీనివాసరావు తో పాటు బొర్రమాంబ యువజన సేవా సంఘం అధ్యక్షులు గొన్న గణేష్ కార్యదర్శి రమా విష్ణు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి తదనంతరం స్వతంత్ర దినోత్సవ వేడుకలు ప్రారంభించారు ఈ యొక్క వేడుకలో కమిటీ సభ్యులు సేనాపతి వెంకట రమణ ,పల్లి బొర్రయ్య ,ఉరిటి రాయణరావు, మహిళలు గొంతిన భారతి, మజ్జి సత్యవతి యువజన సంఘ సభ్యులు గొన్న సోమేష్ , రమేష్



కుమార్, గొన్న శ్రీనివాసరావు( డాక్యార్డ్) బలిరెడ్డి కళ్యాణ్, మదన్ , బూడిద నాగు, సాంబశివ సాయి, మధు, తుంపాల మణికంఠ, గొన్న నూకరాజు, పల్లి కుమార్ ,గల్ల పవన్, ఎడ్ల మణికంఠ ,పవన్, కరణం సాయి, సేనాపతి చైతన్య, కార్తీక్ తో పాటు చిన్న పిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలాలతో నే మనకు స్వాతంత్రం తాసిల్దార్ ముర్షద్



సిద్ధవటం, (శుభోదయం న్యూస్) : స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలాలతోనే మనకు స్వాతంత్రం వచ్చిందని అలాంటి మహనీయులను మనము గుర్తు చేసుకోవాల నీ తాసిల్దార్ మురుషద్ పేర్కొన్నారు అలాగే సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మురుషద్ జాతీయ) జెండాను ఆవిష్కరించారు సివిల్ జూనియర్ జడ్జి కోర్టులో ఇన్చార్జి జడ్జి బి గాయత్రి జెండా ఆవిష్కరించారు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జవహర్ బాబు అటవీ శాఖ కార్యాలయంలో అటవీ క్షేత్ర అధికారి కళావతి సిద్ధవటం సచివాలయంలో సర్పంచ్ బి నాగరాణి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు ఆధ్వర్యంలో విద్యా కమిటీ చైర్మన్ ఎన్ నాగార్జున జెండాను ఆవిష్కరించారు అదేవిధంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట శేషయ్య కూడా ఉపన్యాసించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సిబ్బంది సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య ఉపసర్పంచ్ సయ్యద్ ఇదాయతుల్లా పంచాయతీ సెక్రటరీ కామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు ఘనంగా సత్కరించిన గ్రామ మహిళా సర్పంచ్ భవనాసి నాగరాణి



సిద్ధవటం, (శుభోదయం న్యూస్) : మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ సచివాలయంలో గురువారం స్వాతంత్ర దినోత్సవం78 వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా జాతీయ పథకాన్ని గ్రామ సర్పంచ్ భవనాసి నాగరాణి అధ్యక్షతన ఎగురవేశారు పారిశుద్ధ కార్మికులకు స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా ఘనంగా శాలువతో సత్కరించి గజ మాలలు వేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భవనాసి నాగరాణి మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల వల్ల మన భారత దేశంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని అందులో గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వారికి ఘనంగా సత్కరించామని ప్రతి పేదవాడికి అరుదైన గౌరవం రావాలని మా ప్రభుత్వ లక్ష్యమని ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం చేసే విధంగా మా ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు ప్రారంభోత్సవం చేస్తున్నారని ప్రతి పేదవానికి మా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని గ్రామ మహిళా సర్పంచ్ భవనాసి నాగరాణి అన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి గ్రామపంచాయతీలో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని గత వైసిపి ప్రభుత్వం లో మీరు చూసే ఉంటారు ఇలా వేడుకలు జరిగాయా అంటూ ఆమె అన్నారు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసి ప్రతి గ్రామపంచాయతీలో జాతీయ పండుగలాగా జరుపుకోవాలని మా ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామ సర్పంచ్ అధ్యక్షతన వేడుకలు ఘనంగా జరిగాయని గ్రామపంచాయతీలో ఎల్లవేళలా ప్రజా సమస్యలపై అందుబాటులో ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ సర్పంచ్ ప్రతినిధి బి ఓబులయ్య ఉప సర్పంచ్, హిదాయత్ జనసేన పార్టీ మండల అధ్యక్షులు రాజేష్ ముస్లిం మైనారిటీ సోదరులు బాబి పసుపులేటి కళ్యాణ్ విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## శ్రీసాయి స్కూల్ నందు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సిద్ధవటం, (శుభోదయం న్యూస్) : సిద్ధవటం మేజర్ గ్రామపంచాయతీ బ్రాహ్మణ వీధి లో ఉన్న శ్రీ సాయి హై స్కూల్ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య గారు మాట్లాడుతూ ఈ రోజు మనం అనుభవిస్తున్న ఈ స్వచ్ఛ, స్వంతంత్రాలు మన దేశ నాయకులు ఎందరో స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసి,మహాత్మాగాంధీ గాంధీ గారి నాయకత్వంలో అహింసా మార్గంలో బ్రిటీష్ వారితో పోరాడి మనకు స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టారు.కాబట్టి పెద్దలు సంపాదించి పెట్టిన ఈ స్వతంత్ర ఫలాలను అనుభవించాలంటే విద్యార్థినీ,విద్యార్థులు అందరూ బాగా చదువుకొని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తయారు కావాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రేవతిదేవి గారు అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన,వక్తృత్వ మరియు వివిధ రకాల ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## దాసరి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : దుర్గాపురం, పసుపులేటి వారి వీధిలో జనసేన పార్టీ 27వ డివిజన్ అధ్యక్షులు దాసరి నాగరాజు, ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిదులు గా సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టి వంశీ, మరియు జనసేన పార్టీ విజయవాడ నగర ఉపాధ్యక్షులు కామల్ల సోమనాథం గారు విచ్చేసి జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచారు..ఈ కార్యక్రమంలో పసుపులేటి పిచ్చేశ్వరరావు రాజనాల శ్రీనివాసరావు, క్రాంతి, గిరీష్, మారాసు రమణ, సుధాకర్,బండారువంశీ నున్న కుమార్,సర్దార్,సందీప్ ,ప్రభు,అక్కిశెట్టి ప్రసాద్,గోపి, మల్లెల ఫణి , పాల్గొన్నారు..

# ఎందరో మహానుభావుల త్యాగ ఫలం మన స్వాతంత్ర్యం

## రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు జిట్టా శ్రీనివాసరావు



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్)ఆగస్టు 15 : బాపట్ల శ్రీ భావపురి విద్యాసంస్థలు నందు 78 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..ముఖ్య అతిథిగా పాల్గొన్న జిట్టా శ్రీనివాసరావు ఎందరో మహానుభావుల త్యాగ ఫలం మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని అన్నారు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు బాపట్ల పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల శాసనసభ్యులు



శ్రీ వేగేసిన నరేంద్ర వర్మ గారలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2047 వికసిత భారత్ కోసం విశేషం గా కృషి చేస్తున్నారని జిట్టా శ్రీనివాసరావు గారు తమ ప్రసంగం లో తెలియజేసి అభ్యర్థులకు రు. 3000/ విలువ గల 30 పుస్తకాలు 30 మందికి ఉచితంగా పంపిణీ చేశారుదాని లో భాగంగా వివిధ ఉద్యోగ పరీక్షలకు ఇక్కడ శిక్షణ పొందుచున్న ఉద్యోగార్థులు అందరూ శ్రీ భావపురి విద్యాసంస్థలకు తమ కుటుంబాలకు దేశానికి విశేషమైన సేవలు అందించడానికి కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు పొందాలని అదే మనకు స్వాతంత్ర్యం అందించిన మహానుభావులు కు మనం అందించే ఘనమైన నివాళి అని ప్రిన్సిపాల్ ఆవల వెంకటేశ్వర్లు, సీనియర్ ఫ్యాకల్టీ శ్రీ శర్మ సార్ కోరారు మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడానికి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడం ఒక గొప్ప అవకాశం అని ఇంగ్లీష్ ఫ్యాకల్టీ శ్రీ కృష్ణ సార్ పేర్కొన్నారుఇంకా ఈ కార్యక్రమంలో దేవిక మేడం రియాజ్ సార్ఆఫీస్ ఇన్చార్జి గడ్డం శ్రీనివాసరావు వివిధ ఉద్యోగ పరీక్షలకు శిక్షణ పొందుచున్న ఉద్యోగార్థులు పాల్గొన్నారు అందరికీ నమస్కారములు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

# భారత రాజ్యాంగ నిర్మాతలు ఎవరో తెలియని స్థితిలో కృష్ణాజిల్లా సహకార బ్యాంక్ మైలవరం బ్రాంచ్ సిబ్బంది:



మైలవరం రిపోర్టర్: (శుభోదయం న్యూస్) : మైలవరం లోని స్థానిక కృష్ణా జిల్లా సహకార బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు... ఇక్కడ వింత ఏమిటంటే జాతీయ జెండా ప్రక్కన స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న అమర వీరుల చిత్రపటం కాకుండా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు కేడీసీసీ బ్యాంకు సిబ్బంది. ఈ బ్యాంకు మైలవరం నడిబొడ్డున ఉండటంతో పైగా ప్రధాన రహదారి పక్కనే జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడంతో ఆ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు ప్రజలు గందరగోళానికి గురయ్యారు. అటుగా వెళుతున్న ఓ విలేఖరి సాధారణంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో స్వాతంత్ర ఉద్యమం కోసం ప్రాణాలు త్యాగలు చేసిన అమరవీరుల చిత్రపటాలు ఉంచాలి. కానీ మీరు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫోటో ఉంచారు అని సలహా ఇవ్వగా...మా దగ్గర ఈ ఫోటోనే ఉంది అందుకే పెట్టాం అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు ఆ బ్యాంక్ మేనేజర్.అంటే భారత ప్రజలకు జాతిపిత అయిన మహాత్మ గాంధీ ఫోటో కూడా లేకుండా పోయింది ప్రభుత్వ కార్యాలయాల్లో అని ప్రజలు విస్తుపోతున్నారు. ఇది చూసిన అక్కడ స్థానికులు తెలియదు చెబితే వినరు అన్న చందంగా కేడీసీసీ బ్రాంచ్ సిబ్బంది తీరు ఉందని అక్కడ విద్యావంతులు ప్రజలు అంటున్నారు. అయినా కేడీసీసీ బ్రాంచ్ లో స్వతంత్ర ఉద్యమ వీరుల ఫోటోలు లేవా? కొనే స్తోమత లేదా ? లేకపోతే సూచన ప్రాయంగా స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుతున్నారని పలు విమర్శలు వినబడుతున్నాయి. ఇలాంటి వారిపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# గాంధారికి క్రీడా మైదానం మంజూరికి ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్..



గాంధారి(శుభోదయం న్యూస్ ): మండల కేంద్రంలో క్రిడా మైదానం మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ అన్న తెలిపారు.. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా హామీ తీసుకున్నారు..వారం క్రితం ముఖ్యమంత్రి తో కలసి అమెరికా వెళ్లిన ఎమ్మెల్యే క్రిడా మైదానం విషయమై రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరికి హామీ తీసుకున్నట్లు చెప్పారు..స్థల పరిశీలన చెసుకోవాల్సిందిగా రేవంత్ రెడ్డి సూచించారన్నారు.. ఈ విషయమై ఎమ్మెల్యే సంబంధిత రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. దీంతో ఎల్లారెడ్డి ఆర్డీవో, గాంధారి ఎమ్మార్వో లు కలసి స్థల పరిశీలన సైతం చేసినట్లు ఎమ్మెల్యే మదన్ అన్న తెలిపారు..5 ఎకరాల స్థల సేకరణ చేశమన్నారు..త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు.. ఈ క్రిడా మైదానం ఏర్పాటు ద్వారా జిల్లాలోనే అతి పెద్ద మండలమైన గాంధారి యువకులకు క్రిడలు ఆడుకోవడానికి అనువుగా ఉంటుంది. ఎన్నో ఏళ్ళ యువకుల కల నెరవేరనుంది.. క్రిడ మైదానం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# టంగుటూరులో పలుచోట్ల ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు!



టంగుటూరు, (శుభోదయం న్యూస్) : 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా టంగుటూరు పంచాయతీ కార్యాలయంలో గురువారం ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు ఆగస్టు 15 విశిష్టత గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. తదనంతరం పంచాయతీ కార్మికుల శ్రమకు గుర్తింపుగా పలువురు నాయకులు శాలువాలతో వారిని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు సర్పంచ్ మధిరల మమత ఉప సర్పంచ్ మక్కెన కోటేశ్వరరావు కామని వెంకట్రావు మక్కిన హరిబాబు పంచాయతీ కార్యదర్శి ఎన్ జగదీష్ బాబు 20 వ వార్డు బాపూజీ కాలనీ మెంబర్ ఆబోతు బాబురావు 15వ వార్డు మెంబర్ కొమ్ము సురేష్ సెంట్రింగ్ రాము మస్తాన్ వల్లి తదితరులు పాల్గొన్నారు... జూనియర్ కాలేజీలో :- పోతుల చెంచయ్య మెమోరియల్ జూనియర్ కాలేజీలో స్వతంత్ర దినోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు చిడిపోతు వెంకటేశ్వరరావు వెంకటసుబ్బయ్య పాల్గొనడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ తొట్టెంపూడి చక్రపాణి మాజీ ప్రిన్సిపల్ బి నారాయణరావు పాల్గొని ఆగస్టు 15 ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది వి లక్ష్మణరావు డి నరహరి బి వెంకటరావు శుభ రత్నం తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా స్వర్గీయ బీనీడి వెంకట నరసయ్య శ్రీమతి తులసమ్మ జ్ఞాపకార్థం వారి కుమార్తె పోతుల ప్రేమ కుమారి కళాశాల విద్యార్థిని విద్యార్థులకు 20,000/- రూపాయలు ప్రోత్సాహ బహుమతిగా అందించడం జరిగింది... ప్రభుత్వ హైస్కూల్ ఆవరణంలో జరిగిన స్వతంత్ర వేడుకల్లో ప్రధానోపాధ్యాయులుపిసి తులసి కుమారి అధ్యక్షతన సభా కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ మక్కెన కోటేశ్వరావు విజయ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ముక్కాల వేదవతి వైస్ చైర్మన్ శ్రీమతి బొజ్జ కవిత పి ఈ టి అరుణ ఉపాధ్యాయ సిబ్బంది రమాదేవి వి రామారావు జే వెంకటేశ్వర్లు పాల్గొని స్వతంత్ర దినోత్సవం విశిష్టత గురించి తెలియజేయడం జరిగింది. తదనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది... భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో :- జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపల్ షేక్ ఖాదర్ బాషా స్వతంత్ర దినోత్సవ ఆవశ్యకత గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించడం జరిగింది. తదనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధ్యాపక సిబ్బంది పాల్గొనడం జరిగింది... శాతవాహన హైస్కూల్లో :- జరిగిన కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బెల్లం కోటేశ్వరరావు పాల్గొనడం జరిగింది కరెస్పాండెంట్ రావూరి సతీష్ బాబు సెక్రటరీ శ్రీ కల్పన ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ విశిష్టత గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధ్యాపక సిబ్బంది పాల్గొనడం జరిగింది.





# నగరంలో అనేక డివిజన్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న, బోండా ఉమా





విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : పలు డివిజన్ లలో జరిగిన వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పిల్లలకు వృద్ధులకు మిఠాయిలు పంచిన, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమ, ముందుగా మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అలాగే పిల్లలకు వృద్దులకు మిఠాయిలు పంచారు,విద్యార్థుల కు బుక్స్ తో పాటు పెన్నులు, పెన్సిల్ పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం అంటే భారతదేశం బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొంది స్వతంత్ర దేశంగా అవతరించిన రోజును జరుపుకునే రోజు. ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఈ రోజును ఘనంగా జరుపుకుంటాము అని, స్వాతంత్ర్యం రావడానికి మన పూర్వీకులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవడం,దేశభక్తిని పెంపొందించుకోవడం, దేశం పట్ల అభిమానం మరియు దేశ సేవ చేయాలనే తపనను పెంపొందించుకోవడం, విభిన్న వర్గాల ప్రజలందరూ కలిసి మన దేశాన్ని అభివృద్ధి చేయాలనే భావనను పెంపొందించుకోవడం. మన భారతదేశం గొప్పతనాన్ని తెలుసుకోవడం మన దేశం యొక్క గొప్ప చరిత్ర, సంస్కృతి మరియు విలువల గురించి తెలుసుకోవడం భావి తరాలకు స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వీరుల గురించి తెలియజేసి దేశ పౌరులుగా తీర్చి దిద్దాలి అని బోండా ఉమ కోరారు.

# ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం

## ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ వెస్ట్ రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : సుజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 16 నుండి సెప్టెంబర్ 14 వరకు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ సుజనా చౌదరి తెలిపారు. సుజన ఫౌండేషన్ , షేర్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపును గురువారం కొత్తపేట కేబీఎన్ కళాశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ పేద మధ్యతరగతి, వర్గాలు ఎక్కువగా ఉన్న పశ్చిమ ప్రజలకు అధునాతన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ హెల్త్ క్యాంపు ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో లభించే వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకువచ్చి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, థైరాయిడ్, , టిబి , సంబంధిత వ్యాధులు డెంగ్యూ ఫీవర్, మొదలైన జబ్బులకు



ఉచితంగా పరీక్షలను నిర్వహించి మందులను అందజేస్తామన్నారు. పశ్చిమ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి నిష్ణాతులైన వైద్య సిబ్బందిని నియమించామన్నారు. మొదటి విడుత హెల్త్ క్యాంపును ఈ నెల 16 నుంచి 23 వ తేదీ వరకు భవానిపురం ఎన్డీయే కార్యాలయంలో నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి విద్యా, వైద్యం, ఆరోగ్యం, మొదలైన రంగాలకు ప్రాధాన్యమిచ్చి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్న సుజనా చౌదరికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలను పెంపొందించడానికి డీఎస్సీ కోచింగ్ సెంటర్లను, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి విజయవాడ పార్లమెంట్ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ చేపడుతున్నామన్నారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ సుజనా చౌదరి కేశినేని శివనాథ్ ల బంధం అన్నదమ్ముల కలయిక వంటిదని వీరిద్దరి కలయికలో విజయవాడ పార్లమెంట్ అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది అన్నారు. సుజనా కు పబ్లిసిటీ ఆర్భాటాలు అవసరం లేదని ఆయనే ఒక బ్రాండ్ గా మారి పశ్చిమ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రయత్నిస్తున్నారన్నారు వాలంటీర్లు, కూటమి నాయకులు, ఐక్యంగా కలిసి మెగా హెల్త్ క్యాంపు ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పైలా సోమినాయుడు,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎమ్మెస్ బైగ్, జనసేన ఆంధ్రా జోన్ కన్వీనర్ భాడిత శంకర్, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు, కె బి న్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాస్, జి వి యన్ ప్రసాద్, షేర్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ పి యస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మధుమోహన్, హెల్త్ క్యాంప్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ బొమ్మ కంటి వెంకటరమణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

## పశ్చిమ సమగ్రాభివృద్దే లక్ష్యం సుజనా చౌదరి



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : ఎన్నికల్లో శాసనసభ్యునిగా విజయం తరువాత తొలిసారిగా జెండా ఎగరవేసిన సుజనా చౌదరి 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భవానిపురం ఎన్డీయే కార్యాలయంలో జాతీయ జెండాను పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాధ్ తో కలిసి ఆవిష్కరించారు. 2024 ఎన్నికల్లో తొలిసారిగా శాసనసభ్యునిగా విజయం సాధించిన సుజనా, జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పశ్చిమ



సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కూటమితో కలిసి ఐక్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ ఈ స్వాతంత్ర దినోత్సవం ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు పంచాలని మనసారా కోరుకుంటున్నానని సుజనా చౌదరి తెలియజేశారు. ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం విజయవాడ పార్లమెంట్ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నిజం చేయడానికి ఎన్డీఏ కూటమి కృషి చేస్తుందన్నారు. ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో పలువురు పాఠశాల విద్యార్థులకు ఎంపీ కేశినేని శివనాథ్, తో కలిసి ఎమ్మెల్యే సుజనా చౌదరి, పుస్తకాలను పంపిణీ చేశారు. బిజెపి నాయకులు వడ్లాని మాధవ్ ఆధ్వర్యంలో శంకర్ కేఫ్ వద్ద ఏర్పాటుచేసిన పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కేశి నేని శివనాద్ , ఎమ్మెల్యే సుజనా చౌదరి, హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు.

## విజయవాడ డిటిసి కార్యాలయంలో

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిటిసి యం. పురేంద్ర





(శుభోదయం న్యూస్ ):దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది ప్రాణాల సైతం అర్పించి మన దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని అటువంటి మహనీయులను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని డిటిసి ఎం పురేంద్ర అన్నారు. స్థానిక బందరు రోడ్డు లోని డీటీసీ కార్యాలయంలో గురువారంనాడు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డీటీసీ యం .పురేంద్ర ,పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులకు ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డీటీసీ యం. పురేంద్ర మాట్లాడుతూ దాదాపు 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనకు ఆగస్టు 15, 1947 తో తెరపడిందని, అప్పటినుండి భారతీయులు స్వయంపాలనకు తెరలేచిందన్నారు. దేశం కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా చేసిన పోరాటాల ఫలితంగా సాధించిన స్వాతంత్ర్యాన్ని ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్నామని గుర్తుచేశారు. స్వాతంత్ర ఫలాలను ఎలాగైతే మనం అనుభవిస్తున్నామో అలానే దేశంపట్ల కూడా బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు ఉండాలన్నారు. ఉద్యోగులుగా ప్రజలకు సేవలు చేసే అవకాశం మనకు దక్కడం ఎంతో అదృష్టమన్నారు. శాఖాపరంగా ప్రజలు



కోరుకునే సేవలను సత్వరమే పరిష్కారించే విధంగా జిల్లాలోని అధికారులు ఉద్యోగుల పని చేయాలన్నారు. ప్రజలకు ఎప్పుడైతే పారదర్శకత తో సేవలను అందిస్తామో అది దేశానికి సేవ చేసినట్లేనని డీటీసీ పురేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారులు ఆర్ ప్రవీణ్, వెంకటేశ్వరరావు, శివరామ గౌడ్, ఏపీ రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం. రాజుబాబు, కార్యాలయ పరిపాలనాధికారులు సిహెచ్ శ్రీనివాసరావు, అబ్దుల్ సత్తార్, కెవివి నాగ మురళి, ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె భద్రాచలం, అధికారులు ఉద్యోగులు, ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్స్, హెూం గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యూరు రవాణాశాఖ యూనిట్ కార్యాలయంలో

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుబి



ఉయ్యూరు రిపోర్టర్:(శుభోదయం న్యూస్ ):ఉయ్యూరు రవాణా శాఖ యూనిట్ కార్యాలయం నందు గురువారం ఉదయం 8 గంటలకు టీ. వీ. ఎన్. సుబ్బారావు , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల పోరాట ఫలితంగా సాధించిన స్వాతంత్ర్యాన్ని



ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించి స్వాతంత్ర్య ఫలాలను అందిపుచ్చుకోవాలని, మతసామరస్యాన్ని పెంపొందించుకోవాలని, దేశ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోమోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ టీ.వీ.ఎస్. సుబ్బారావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె ఆయిషా ఉస్మాని , సీనియర్ అసిస్టెంట్ ఒగ్గు .జోసఫ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఎస్.కె అబ్దుల్ లతీఫ్ ,ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్స్ వి. శ్రీనివాసరావు, వి .శివరామకృష్ణ ,హెూంగార్డ్ లక్ష్మీనారాయణ, అటెండర్స్ ఆర్ .దుర్గారాణి, వి రాము తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా త్రివర్ణ శోభ.. ఉప్పొంగిన దేశభక్తి



రెంటచింతల (శుభోదయం న్యూస్): 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడగా, జాతీయ పతాకాలతో విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. మండల కేంద్రమైన రెంటచింతలలో రామాలయం, పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, ఫాతిమా విద్యానికేతన్,వైఆర్ ఎస్ హైస్కూల్,జాతీయ స్తూపం వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పలువురు వక్తలు పాల్గొని సమరయోధుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న వక్తలు తహసీల్దార్ కరుణాకర్,ఏచూరి వెంకట సైదయ్య, కట్టమూరి వెంకట నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ ఎస్ మోహన్, విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన సమరయోధులు, వీర జవాన్ల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. స్వాతంత్రోద్యమ కాలంలో నిష్కలంక దేశభక్తిపరులైన నాళంమట్టపల్లి, కన్నెగంటి హనుమంతులను వారు స్మరిస్తూ సమరయోధుల త్యాగఫలంతో సిద్ధించిన స్వాతంత్ర్యం భారతీయతకు నిదర్శనం అన్నారు. స్వేచ్ఛకు ప్రతీకయైన మువ్వన్నెల జెండా రెపరెపలు దేశభక్తిని చాటుతోందన్నారు. త్యాగధనులు తరతరాలకు వెలుగు దివ్వెలుగా భాసిల్లుతూ మనందరిలో దేశభక్తిని పెంపొందించే నిరంతర శక్తిగా ఉన్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నేత కర్నాటి కోటయ్య,ఏరువ ప్రతాపరెడ్డి, గుండా రామ్మూర్తి, ఆకుల నరసింహారావు,నాళం బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ లైన్ ఇన్స్పెక్టర్ అవార్డు అందుకున్న శ్రీనివాసాచారి



రెంటచింతల (శుభోదయం న్యూస్): విధి నిర్వాహణలో ఉత్తమ సేవలు అందించినందుకు రెంటచింతల మండల విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీరామదాసు శ్రీనివాసాచారికి అవార్డు దక్కింది. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గుంటూరు సర్కిల్ విద్యుత్ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఆయన అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసాచారికి విద్యుత్ శాఖ ఎస్ ఇ ఎ. మురళి కృష్ణ యాదవ్ అవార్డును అందజేస్తూ మాట్లాడారు. విద్యుత్ శాఖలో సిబ్బంది పునాది వంటి వారని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో లైన్ ఇన్స్పెక్టర్ , లైన్ మెన్స్,సిబ్బంది అందించే సేవలు అమూల్యమైనవన్నారు. వారి కృషిని గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం రోజున సముచితంగా గౌరవించడం ఆనందాయకమన్నారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు శ్రమిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది సేవలతో సంస్థ గౌరవం,ప్రతిష్ఠ పెరుగుతుందని ఆయన పేర్కొంటూ శ్రీనివాసచారిని అభినందించారు. సహచర సిబ్బంది సహాయ సహకారాలతో తనకు అవార్డు రావడం సంతృప్తి కలిగించిందని వారందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు ఈ సందర్భంగా శ్రీనివాసాచారి పేర్కొన్నారు. మాచర్ల డివిజన్ పరిధిలో ఉత్తమ లైన్ ఇన్స్పెక్టర్ అవార్డు అందుకున్న శ్రీనివాసాచారికి డి ఇ జె.హరిబాబు,ఎడిఇ వీరేశ్వరరావు,ఎ ఇ షేక్ మస్తాన్ వలి, లైన్ మెన్ ఎస్.వెంకటేశ్వర్లు,వి.అచ్యుత్, శ్రీనివాస్ ,ప్రభు సహచర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## స్వాతంత్రం చివరి వ్యక్తి వరకూ చేరాలి..

### మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె. రాజిరెడ్డి



దోమ, (శుభోదయం న్యూస్ ):సమాజంలోని చివరి వ్యక్తి వరకు "స్వాతంత్రం"అనే పదం అనుభవించడం కోసం డెబ్బై ఏనమిదెళ్లు అయిన అనుభవించని ఫలాలు చూస్తున్నాం అని దోమ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు కె.రాజిరెడ్డి అభిప్రాయ పడ్డారు. పంద్రాగస్టు సందర్భంగా ఆయన ఒక ప్రకటన ద్వారా తెలిపిన సందర్భం నిజంగా మనిషి తనకు తాను అనుభవివించాల్సిన హక్కులు సౌభ్రాతృత్వం సమానత్వం స్వేచ్ఛకొరకు చదువు కూడా ఎంతో ముఖ్యమన్న ఆశాభావం వ్యక్తచేశారు. ప్రపంచ వాటలో1952 లో భారత జి డి పి 3.6 కాగా నేడు 37 లక్షల కోట్ల డాలర్ల వాట నమోదు చేసుకొని 2047 వరకు వికసిత్ భారత్ గా నిలవాలన్నలక్షం కు గ్రామీణ స్థాయి నుండే వ్యక్తి వ్యవస్థల అబివృద్ధికి కేంద్రం అనేక కార్యక్రమాలు తిస్కోవల్సి ఉంటుందన్నారు. అందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించాలి. పతకాల అమలు చేసే శాఖల నిర్లక్షం తో పేదరికం నిరక్ష రాశ్యత తీరడం లేదు కేంద్ర పతకాలు ఇంకా ఇప్పటికీ గ్రామీణ ప్రజలకు తెలియని పరిస్థితులు ఉన్నాయి అంతర్జాతీయ వేదిక పై భారత్ వాణి పెరుగుతున్నదని స్థిరంగా ఇంకా ముందుకు పోవాలంటే యూనివర్సిటీల నిర్వహణ పై దృష్టి పెట్టి నైపుణ్య విద్యా వ్యవస్థ ద్వారా గ్రామీణ పరిస్థితులపై అవగాహన పెంచుకొని ప్రాజెక్టులు చేసే విధంగా నిపుణ మానవ విద్యార్థులను తయారు చేయాలి.

## జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన సెక్రెటరీ రాములు



దోమ, (శుభోదయం న్యూస్ ):వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలో ని మోత్కూర్ గ్రామం లో 78 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయం లో జాతీయ జెండాను ఎగరవేసిన సెక్రెటరీ రాములు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కేశవులు, బాలరాజ్, గోపాల్, రామలింగం, కృష్ణ,పంచాయతీ సిబ్బంది, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారతదేశం ఎల్లప్పుడూ సహనం మరియు ధైర్యాన్ని ప్రదర్శిస్తుంది

### సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీవీ నరసింహులు



హైదరాబాద్,(శుభోదయం న్యూస్ ): సిబిఐటి కళాశాల ప్రాంగణంలో భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్ జిఐటి మరియు సిబిఐటి సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీవీ నరసింహులు జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. భారతదేశం ఎల్లప్పుడూ సహనం మరియు ధైర్యాన్ని ప్రదర్శిస్తుంది. మనం ఏ ప్రపంచ యుద్ధాల్లోనూ పాల్గొనలేదు. భారతదేశం ఎప్పుడూ శాంతిని కోరుకుంటుంది. మరియు ఇప్పుడు ప్రపంచం మన దేశాన్ని రైస్ బౌల్ గా పిలుస్తున్నారు. మన దేశము ఎన్నో దేశాలకు గోదాములు, బియ్యం మరియు పప్పుదినుసులు ఎగుమతి చేస్తున్నాము. ఎమ్ జిఐటి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జిసిఎమ్ చంద్రమోహన రెడ్డి మాట్లాడుతూ ఈ రోజున మాన హృదయాలు గర్వంతో మరియు కృతజ్ఞతతో ఉప్పొంగుతాయి. ఈ రోజు, మేము కేవలం తేదీని జ్ఞాపకం చేసుకోముబీ మేము స్వేచ్ఛ యొక్క స్ఫూర్తిని జరుపుకుంటాము మరియు ఆ స్వేచ్ఛను పొందేందుకు మన స్వాతంత్ర్య సమరయోధులను చేసిన త్యాగాలను గౌరవిస్తాము. ఈ ఉత్సవానికి వివిధ విభాగాధిపతులు, డైరెక్టర్స్, సలహాదారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## "ఫీల్ గుడ్ హెూమ్స్" లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హైదరాబాద్(శుభోదయం న్యూస్ ):హైదరాబాద్‌లోని గంధంగూడలోని ప్రతిష్టాత్మకమైన గేటెడ్ కమ్యూనిటీలో ఒకటైన "ఫీల్ గుడ్ హెూమ్స్" లో 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫీల్ గుడ్ హెూమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ టి శ్రీనివాస్ జెండాను ఎగురవేసి మన స్వాతంత్ర్య పోరాటం గురించి తెలిపారు. ఇప్పుడు మనం స్వాతంత్ర్య సమరయోధుల యొక్క ఎన్నో త్యాగాలు వల్ల మనమందరం స్వాతంత్ర్యాన్ని ఆస్వాదిస్తున్నాము. వారి యొక్క త్యాగాలను మనం మరువకూడదు. వారికి నివాళులు అర్పిద్దాం అని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సీనియర్ సభ్యులు రాజు, రవికిరణ్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



పాపన్నపేట (**శుభోదయం న్యూస్**):పాపన్నపేట మండల వ్యాప్తంగా గురువారం 78 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పాపన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి నాయిమ్,భాజపా కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు సుంకరి కిష్టయ్య,కాంగ్రెస్ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,ఎమ్మార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ లక్ష్మణ్ బాబు,మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద డిఎల్ పివో సురేష్ బాబు,వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద అధికారి నాగంకృష్ణ,స్థానిక ఠాణా వద్ద ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,ఏడుపాయల వనదుర్గమ్మ కార్యాలయం వద్ద ఈఓ కృష్ణ ప్రసాద్ ఆలయ సిబ్బందితో కలిసి మువెన్నెల జెండా ఎగురావేశారు.పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ జాతీయ జెండా ఎగురావేసి,గీతలాపన చేశారు.ఈసందర్భంగా ఇంచార్జ్ ఎంపీవో వేణుగోపాల్,ఏపీవో సంతోష్,డీసీసీబీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము చైర్మన్ గునిశెట్టి మల్లేశం,భాజపా మండల అధ్యక్షుడు బికొండ రాములు,నాయకులు శ్రీకాంత్ అప్ప,గడీల శ్రీనివాస్ రెడ్డి,నిటలాక్షప్ప,గురుమూర్తి గౌడ్,నిటలాక్షప్ప,ముశెట్టి కిష్టయ్య,నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి కాదు...ఇష్టపడి చదివాలి.! విశ్రాంత ఉపాధ్యాయులు సి. బిచ్చిరెడ్డి.



దోమ (**శుభోదయం న్యూస్**):దోమ మండల కేంద్రనీకి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు సి. బిచ్చిరెడ్డి దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పలితాలలో 10/10 విద్యార్థులకు 10,000 పది వేల రూపాయలను ప్రోత్సాహకంగా ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థిని అనూష కు అందజేశారు.ఈ సందర్భంగా పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు సి. బిచ్చిరెడ్డినీ శాలువాతో పాఠశాల బృందం సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

## స్వాతంత్రోద్యమంలో దేశభక్తుల పోరాటం స్ఫూర్తిదాయకం::తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. వి.బి.రాజేంద్ర ప్రసాద్



ఉయ్యూరు పట్టణంలో (శుభోదయం న్యూస్): పలు వార్డులలో స్థానిక నాయకులు,అదే విధంగా రేషన్ డీలర్లు,భావన నిర్మాణ కార్మికుల యూనియన్,మరియు ఆటో నగర్ యూనియన్ల ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లోఏర్పాటు చేసిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై వి బి రాజేంద్ర ప్రసాద్ అనంతరం రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బ్రిటీష్ నిరంకుశ పాలన నుంచి మనకు స్వేచ్ఛా వాయువులు తెచ్చేందుకు తమ జీవితాన్నే పణంగా పెట్టిన స్వాతంత్ర్య పోరాట యోధులను నిత్యం స్మరించుకోవాలన్నారు,స్వాతంత్రం తెచ్చేందుకు ఎంతో మంది మహామహనీయు పోరాటం చేసి మన కోసం ప్రాణ త్యాగాలు చేసిన వారి త్యాగాను భావి తరాలకు చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా మనదేశం ఉందని మనదేశం యొక్క సార్వభౌమత్వాన్ని సమగ్రత జాతీయ సమైక్యతను కాపాడవలసిన బాధ్యత ప్రతి పౌరుని పైనా ఉందనారు, ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మునిసిపల్ మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు,టిడిపి సగర సాధికార సమితి కన్వీనర్ జంపన శ్రీనివాస్ ,మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి కుమార్ అబ్దుల్ ఖుద్దస్ , కాన్సెలర్లు పల్యాల శ్రీనివాస్ ,పరిమిసలోమి, బూరెలరమణ, చెదుర్తిపాటి ప్రవీణ్ కుమార్,రెడ్డి రమణ షఫీ,గణేష్,వల్లూరి శివ, బూరెల నరేష్,తెలుగు యువత అధ్యక్షులు కోడె హరీష్ , పైడియ్యా, భాగ్యరాజ్ . లక్ష్మణ, అప్పల నాయుడు,చాన్ బాషా,తిరుపతి రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగిన 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



గుడివాడ (శుభోదయం న్యూస్):గుడివాడ పట్టణ టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం పండగ వాతావరణంలో ఘనంగా జరిగాయి.ఎమ్మెల్యే వెనిగండ్ల ఎన్డీఏకుటమీ పార్టీల నాయకులతో కలిసి ఎంపీ వల్లభనేని బాలసౌరి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు జాతీయగీతం ఆలపిస్తూ.... పతాక వందనం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ..... ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మన దేశ అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని మువ్వన్నెల జెండాగా సగర్వంగా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని తెలిపారు.ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగ ఫలమన్నారు.అనేక ప్రాణత్యాగాలు, అనేకానేక జీవిత త్యాగాల ఫలితం ఈ స్వాతంత్ర్యమని, ఎందరో మహామహుల త్యాగాల వెల కట్టలేని బహుమతి ఈ స్వాతంత్ర్యమని, అటువంటి మహనీయులందరికీ శిరస్సు వంచి వినమ్రంగా నమస్కరిస్తున్నామనీ నాయకులు పేర్కొన్నారు. ముందుగా నెహ్రూ చౌక్ సెంటర్లోని ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల... కాకర్ల వీధిలోని టంగుటూరి ప్రకాశం పంతులు (గర్ల్స్ హై స్కూల్), ఎన్టీఆర్ స్టేడియం, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో జరిగిన వేడుకల్లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము.... జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, గుడివాడ టౌన్, రూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసె మురళీ, దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, టిడిపి – జనసేన – బిజెపి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, ఐ టీడీపీ, తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో ఎన్డీఏ కుటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్):ప్రజల సమగ్రాభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు గురువారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసారు అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసార మహాలక్ష్మి పథకంలో భాగంగా నాటి నాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీపై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుంది, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు లక్షా 59 వేల 743 గ్యాస్ సిలిండర్లను సబ్సిడి పై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 4 కోట్ల 77 లక్షల రూపాయలు సబ్సిడీ సోమ్ము జమ చేశామని మహిళా కమిషన్ చైర్ పర్సన్ పేర్కొన్నారు గృహావసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా పథకాన్ని ప్రభుత్వం మార్చ్ 1,2024న ప్రారంభించి ఇప్పటివరకు మనం జిల్లాలో 5 లక్షల 36 వేల 304 జీరో బిల్లులు జారీ చేసి విద్యుత్ పంపిణీ సంస్థలకు 21 కోట్ల 69 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించడం జరిగిందని తెలిపారు అర్హులైన లబ్ధి దారులందరికీ గ్యారెంటీ పథకాలు చేరే విధంగా ఎంపీడీవో కార్యాలయం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేశామని మహిళా కమిషన్ చైర్ పర్సన్ తెలిపారు ఒక సంఘం అభివృద్ధి కి ఆ సంఘంలోని మహిళలు సాధించిన అభివృద్ధి కొల మానమని దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అన్నారు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాలచే 30 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టించామని జిల్లాలో 4 అమ్మ క్యాంటీన్ ల 12 రకాల వివిధ వ్యాపార వాణిజ్య యూనిట్ల నెల కొల్పెందుకు ప్రణాళికలు రుపొందిస్తున్నామని అన్నారు జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో అమృత్ 2 క్రింద 314 కోట్లు 92 లక్షల ఖర్చు చేస్తూ వాటర్ సంపుల నిర్మాణం పైప్ లైన్ బల్క్ ఫ్లో మీటర్ వాటర్ ట్యాంకులు సివర్ ట్రంక్ మెయిన్ నిర్మాణం మొదలగు పనులను టి యూ ఎఫ్ ఐ.డి.సి నిధుల క్రింద 174 కోట్లు ఖర్చు చేస్తూ అవసరమైన సిసి రోడ్లు సిసి డ్రైన్లు సెంట్రల్ లైటింగ్ మున్సిపల్ భవన నిర్మాణాలు మొదలగు అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రజా ప్రభుత్వం బలోపేతం చేసిందని ఆరోగ్య శ్రీ కవరేజిని ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, 163 కొత్త వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తెచ్చామని మన జిల్లాలోని ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించేందుకు రామగుండంలోని సింగరేణి వైద్య కళాశాల పరిధిలో 142 కోట్ల వ్యయంతో 355 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలను కల్పిస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 20 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం సమీకృత రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను నిర్మిస్తామని తెలిపారు ఉపకార వేతనాలు ఫీజు రీయింబర్స్ మెంట్ క్రింద ప్రస్తుతం సంవత్సరం జిల్లాలోని ఎస్సీ విద్యార్థులకు కోటి 25 లక్షల 38 వేల రూపాయలు 528 మంది ఎస్టీ విద్యార్థులకు 17 లక్షలు 300 మంది మైనార్టీ విద్యార్థులకు 62 లక్షల రూపాయిలు 2594 మంది బీసీ ఈబీసీ విద్యార్థులకు 3 కోట్ల 8 లక్షలకు పైగా నిధులను విడుదల చేశామని అన్నారుమన యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించి ప్రపంచస్థాయి పోటీలకు సన్నద్ధం చేసే దిశగా ఎంపిడిఓ ప్రాంగణంలో ఆధునిక టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేశాం అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 140 మంది ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలను అందజేసారు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సంఘం పరిధిలోని 433 సంఘాలకు 45 కోట్ల 14 లక్షల 80 వేల రూపాయల విలువ గల బ్యాంకు లింకేజీ రుణం చెక్కు చెక్కును ముఖ్య అతిథి అందించారు, 48 మెప్మా సంఘాలకు 5 కోట్ల 23 లక్షల 50 వేలు విలువ చేసే రుణాలను పంపిణీ చేశారు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద 58 కుటీర పరిశ్రమల ఏర్పాటుకు 92 లక్షల 50 వేల రుణాన్ని అందజేశారు అనంతరం ముఖ్య అతిథి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ మహిళా శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్య శాఖ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్ లను పరిశీలించారు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో ఎంపికైన 9 వినూత్న ఆవిష్కరణలను ముఖ్య అతిథి పరిశీలించి ఆవిష్కర్తలను ప్రశంసించారుఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రిన్సిపాల్ జిల్లా సెషన్స్ జడ్జి డాక్టర్ డి హేమంత్ కుమార్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మహిళ కమిషన్ రాష్ట్ర సభ్యురాలు కటారి రేవతి రావు అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ శ్యాం ప్రసాద్ లాల్ డి.సి.పి. ఎం.చేతన ఆర్.డి.ఓ. బి.గంగయ్య కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్ జిల్లా అధికారులు

ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రామగుండం ప్రెస్ క్లబ్ లో స్వతంత్ర జెండా ఆవిష్కరణ



(శుభోదయం న్యూస్):78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రామగుండం ప్రెస్ క్లబ్ కార్యాలయం ఎదుట మూడు రంగుల మువ్వన్నెల జెండా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహంకాళి సంపత్, గుండారపు శ్రీనివాస్, జాన్ పోతుల, శ్యామ్, నంబయ్య, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఇంటింటా ఇన్నోవేటర్ వినూత్న ఆవిష్కరణల స్టాల్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటింటా ఇన్నోవేటర్ వినూత్న ఆవిష్కరణల స్టాల్ అందర్నీ ఆకట్టుకుందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి తెలిపారు.గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ పరేడ్ మైదానంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "వినూత్న ఆవిష్కరణల స్టాల్ " చూపరులను విశేషంగా ఆకట్టుకున్నదని తెలిపారు.తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేటర్ ప్రదర్శనలో ఈ సంవత్సరం జిల్లాకు చెందిన ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థితో పాటు మరో 8ఎగ్జిబిట్స్ ఉత్తమంగా నిలిచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన ప్రదర్శనలో కనువిందు చేసినట్టు పేర్కొన్నారు.జిల్లాలోని ఎలిగేడ్ మండలంలోని ధూళికట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి డి.జశ్వంత్ రూపొందించిన ప్రత్యేక కొడవలి రైతులకు ఇతోధికంగా ఉపయోగపడుతుంది.యువ టెక్నోక్రాట్ ఎం.జాహ్నవి గని కార్మికులకు ఉపయోగపడే రీతిలో తయారు చేసిన సురక్షితమైన 'టోపి' ఆకట్టుకున్నాయి.మంథని నాగారం కు చెందిన యువ ఇంజనీర్ ఎం.శశిరత్ రెడ్డి తయారుచేసిన "ఎలక్ట్రిక్ పవర్ వీడర్" రైతులకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంది. జి.ప్రదీప్ కుమార్ రూపొందించిన 'వాడిన నూనెతో నడిచే పొయ్యి', దూళికట్టకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి జి.విష్ణు నడకతో విద్యుత్తును తయారుచేసిన "ఫూట్ స్టెప్ పవర్ జనరేషన్" అలరించిందని అన్నారు.రొంపికుంట గ్రామానికి చెందిన జి.కుమార్ రైతులకు ఉపయుక్తమైన విధంగా రూపొందించిన 'ఫెర్టిలైజర్ స్ప్రేయింగ్ మిషన్', రామగుండంకు చెందిన యువ ఇంజనీర్ ఎస్.వర్షిణి తయారుచేసిన "మొబైల్ డిటెక్టర్" చాలా ఉపయుక్తంగా ఉందని అన్నారు.బంజరుపల్లికి చెందిన కె.సురేష్ రెడ్డి తయారుచేసిన గ్రావిటీల్ బేస్డ్ ఎలక్ట్రిసిటీ జనరేషన్, అంతర్గాం మండలం రాయదండి గ్రామానికి చెందిన పల్లె రాజు ఫౌల్ట్రీ రైతులకు ఉపయుక్తంగా తయారుచేసిన చాలా తక్కువ కరెంట్ వినియోగంతో నడిచే "ఆటోమేటిక్ ఎగ్ ఇంక్యూబేటర్" ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆవిష్కరణలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిషన్ రాష్ట్ర సభ్యురాలు కటారి రేవతి రావు, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్, డి.సి.పి. ఎం.చేతన, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి రోడ్ లోని డీటీసీ కార్యాలయంలో గురువారం నాడు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఏలూరు జిల్లా: (శుభోదయం న్యూస్):చింతలపూడి రోడ్ లోని డీటీసీ కార్యాలయంలో గురువారంనాడు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో డీటీసీ శాంత కుమారి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ళు పూర్తి అయిందని, ఇప్పుడు 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపు కుంటున్నామని ఆమె అన్నారు. ఎందరో మహానుభావుల కష్ట ఫలితమే ఈనాడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రమని ఆమె గుర్తుచేశారు. దేశం పట్ల పౌరులందరు భక్తిభావం ను కలిగి ఉండాలని, అప్పుడే దేశాన్ని అగ్రగామిగా ఉంచగలుగుతామని డీటీసీ అన్నారు. ఉద్యోగులుగా మనమందరము కూడా ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలను అందించాలని, ప్రజల్లో రవాణాశాఖకు మంచి పేరు వచ్చే విధంగా పనిచేయాలని డిటిసి శాంతకుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో శ్రీహరి మోటార్ వాహన తనిఖీ అధికారులు, ఉద్యోగస్తులు, కానిస్టేబుల్ లు, హెూంగార్డులకు పాల్గొన్నారు.

## ఎ1 ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మరవద్దు అమీన్ భాయ్,




(శుభోదయం న్యూస్):78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవాడ బి ఆర్ టి ఎస్ రోడ్డు లో ఆగస్టు 15 న ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఎ1 ఫౌండేషన్ చైర్మన్ అమీన్ భాయ్ ముఖ్య అతిధిగా హాజరై, జాతీయ జెండాను ఎగుర వేసారు.. అనంతరం జాతీయ గీతం పాడారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – స్వాతంత్ర్యంను సాధించేందుకు చాలామంది స్వాతంత్ర్య సమర యోధులు చేసిన పోరాటాలు, త్యాగాలు, కృషి ఫలితంగా లభించిందన్న విషయాన్ని మరువద్దన్నారు. స్వాతంత్ర్యం రాకపూర్వం మన దేశం విదేశీయుల కబంధ హస్తాల్లో ఉండేదని, వారి పాలనలో మనకు ఎటువంటి స్వేచ్ఛ ఉండేది కాదన్నారు. స్వాతంత్ర్యం సాధించిన తరువాత భారతీయులకు స్వేచ్ఛ లభించిందని, దీని ఫలితంగా భారత రాజ్యాంగం ఏర్పడి, దేశ పౌరులుగా కొన్ని హక్కులు, బాధ్యలు వచ్చాయన్నారు. ఒక్కొక్కరూ ఒక్కో రకమైన బాధ్యతలను దేశం కోసం, సమాజ శ్రేయస్సు, కుటుంబం కోసం నిర్వహించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. విద్యార్థులు తమ పెద్ద వాళ్ళు చెప్పిన మంచి విషయాలు వినాలని, వారి పట్ల వినయంగా ఉంటూ, వారి ఆశలను, ఆశయాలను నెరవేర్చాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమ నాథ్ , రైల్వే శ్రీనివాస్ , అజయ్ . ప్రజా పతి , ఆయాజ్ భాయ్, కొండ జయ లక్ష్మి , , తాళం వినోద్ గారు, రాంబాబు , ప్రవీణ్, సుల్తాన. షాహిన్. రవి, ఇమ్రాన్, సదాం, నాగేశ్వరరావు, గౌసు. ఆసీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు, జాతీయ జెండాలతో తో భారీ ర్యాలీ నిర్వహించారు, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్ లు మరియు స్వీట్లు పంచి పెట్టారు,

## మున్సిపల్ కార్యాలయం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



బాపట్ల పట్టణం : (శుభోదయం న్యూస్):మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జండా అవిష్కరించిన ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు పట్టణ మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్కేటింగ్ క్రీడాకారిణికి అరుదైన గౌరవం



విజయవాడ (శుభోదయం న్యూస్):ఓషియానిక్ ప్రపంచ ఆర్టిస్టిక్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన మాత్రపు జెస్సీరాజ్ గుంటూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా వెళ్లారు. పటమట ఎన్ఎస్ఎం స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న జెస్సీ ఇటీవల న్యూజిల్యాండ్‌లో జరిగిన ప్రపంచ స్కేటింగ్ పోటీల్లో రాణించిన విషయం తెలిసిందే. ఎన్ఎస్ఎం స్కూల్‌లో గురువారం జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం ఆమెకు జ్ఞాపికను అందజేసి సత్కరించింది. అనంతరం గుంటూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన ఆమెను మంత్రి లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.



# వివేకానంద స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పిడుగురాళ్ల,(శుభోదయం న్యూస్):పిడుగురాళ్ల పట్టణంలోని వివేకానంద పాఠశాలలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు న్యాయవాది కుమారస్వామి, సీనియర్ లాయర్స్ ద్వారా చెన్నయ్య, ఉడతా కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, పిడుగురాళ్ల పట్టణ వ్యాపారవేత్తలు రెడ్డి నాగరాజు,నిత్తేటి సుబ్బారావు, కోట వెంకటేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ డైరెక్టర్ రామకృష్ణ మాస్టర్ మిగిలిన పాఠశాలలకు భిన్నంగా చదువుతోపాటు మంచి క్రమశిక్షణ గల విద్యార్థులని తయారు చేసే పనిలోసక్సెస్ సాధించారని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. దీనికి కారణమ్ మా పిల్లలు కూడా మాస్టర్ దగ్గర విద్యను అభ్యసించి మంచి పొజిషన్లో ఉండటం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.న్యాయవాది దారా చెన్నయ్య మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య ఎలా ఉంటది అనేది ప్రత్యక్షంగా చూస్తున్నాను, మా మనవడు మనవరాలు కూడా ఇక్కడే చదువుతున్నారు. వారిని చూస్తుంటే ఎంతో ఆనందం కలుగుతుందని, తల్లిదండ్రులకు పాదాభివందనం చేసే విధానాల్ని మాస్టర్ గారు చక్కగా నేర్పిస్తున్నారు నిజమైన విద్య అంటే ఇదే అన్నారు.ఉడత కోటేశ్వరరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి ఆల్ రౌండ్ డెవలప్మెంట్ విధానాన్ని అవలంబిస్తున్నటువంటి ఏకైక పాఠశాల మన పల్నాడులో వివేకానంద మాత్రమే, ఇది నేను ప్రత్యక్షంగా చూస్తున్నాను. చాలామంది నోటి వెంట విన్నాను ఇది రామకృష్ణ మాస్టర్ కృషికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు 600 మంది దాకా పాల్గొన్నారని డైరెక్టర్ రామకృష్ణ మాస్టర్ తెలిపారు.

## ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా



రాజుపాలెం(శుభోదయం న్యూస్):సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ 78 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాజుపాలెం మండలం, ఇనిమెట్ల గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జెండా ఎగురవేసి, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఎన్నికల హామీలలో భాగంగా గ్రామానికి మంజూరు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేశారు.గణపవరం గ్రామ జడ్పీ హైస్కూల్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జెండా ఎగురవేసి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.అనంతరంఆర్వో వాటర్ ప్లాంట్ రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేశారు. రెడ్డి గూడెం గ్రామంలో లాల్ జాన్ బాషా వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు.ముప్పాళ్ళ మండలం ఇరుకుపాలెం గ్రామం వద్ద గల మదర్సా స్కూల్ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వడ్డేంపూడి పవన్ కుమార్,రాజుపాలెం మండల జనసేన అధ్యక్షుడు తోట నరసయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 'కుర్రా ప్రసాద్' కు విశిష్ట సాహిత్య సేవా పురస్కారం




ఒంగోలు, (శుభోదయం న్యూస్): జిల్లాలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ని స్థాపించి 2003 వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం "శ్రీకృష్ణదేవరాయ ఉగాది కవితా మహోత్సవాలు" ను నిర్వహించి, రాష్ట్ర స్థాయిలో "కుర్రా కోటిసూర్యమ్మ స్మారక సాహితీ పురస్కారాల" ను తెలుగు భాషా వికాసానికి ప్రముఖ సాహితీవేత్తలకు అందజేస్తూ కవిసమ్మేళనాలను ఏర్పాటుచేసి వందలాది మంది కవులను ప్రోత్సహిస్తూ తెలుగు సాహిత్య రంగానికి విశేష కృషి చేస్తున్న సాహితీవేత్త కుర్రా ప్రసాద్ బాబు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్, యస్.పి ల సమక్షంలో సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డోలా వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఉత్తమ సాహిత్య సేవా పురస్కారాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా నాగభైరవ కళాపీఠం అధ్యక్షులు నాగభైరవ ఆదినారాయణ, నరసం గౌరవ అధ్యక్షురాలు టి.అరుణ, కళామిత్ర మండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మ రావు , నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, మిడసల మల్లికార్జునరావు, కనమాల రాఘవులు,రాహుల్ ఫౌండేషన్ ట్రస్ట్ అధ్యక్షులు కరణం రాఘవరావు ,జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు బేతంశెట్టి హరిబాబు అంగలకుర్తి ప్రసాద్, లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, అనుమల మహేంద్ర కుమార్, బొమ్మరాజు మారుతీ భాస్కర శర్మ, పుచ్చకాయల గోవర్ధన రెడ్డి, డాక్టర్ మొగిలి దేవ ప్రసాద్ తదితరులు ప్రసాద్ బాబుకు తమ అభినందనలు తెలిపారు

# టాలెంట్ టెస్టులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ




కనిగిరి ఆర్సీ ఇంచార్జి (శుభోదయం న్యూస్) : 78వస్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉగ్ర టీం, మరియు జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కనిగిరి నియోజకవర్గం లోని 6 మండలాల్లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లలోఆగస్టు15 విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

## కనిగిరి వైసీపీ కార్యాలయంలో ఘనంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్) : కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మన జాతీయ జెండాను ఎగురవేసి జండా వందనం గావించారు.ఈ సందర్భంగా జాతీయ నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ ప్రసాద్ రెడ్డి కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, వైస్ చైర్మన్ మాణిక్యాలరావు కౌన్సిలర్లు దాసరి మురళి దేవరాజ్ మండల పార్టీ అధ్యక్షులు ఎక్కండి శీను బొర్రా రెడ్డి జడ్పిటిసిలు కస్తూరి రెడ్డి ఓకే రెడ్డి మాజీ సింగిల్విండో చైర్మన్ సూరసాని మోహన్ రెడ్డి వైసిపి నాయకులు మూలే గోపాల్ రెడ్డి దాదిరెడ్డి మాలకొండ రెడ్డి గోవర్ధన్ రెడ్డి వెంకట్ రెడ్డి కస్తాల బాలాజీ ఆల శివ కొల్లూరి శివ రాజశేఖర్ రెడ్డి యెహోషువ మహిళా నాయకులు నాగమణి నాగూర్ బి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వివాహ వేడుకల లో పాల్గొన్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.,,



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్) : హనుమంతునిపాడు మండలం మహ్మదాపురం పంచాయతీ కాయకోకుల నాగరాజు కుమార్తే లక్ష్మీ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి



శుభాకాంక్షలు తెలిపిన దద్దాల నారాయణ యాదవ్.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి,వైసీపీ నాయకులు డాక్టర్ షిలారు భాష,గ్రామ సర్పంచ్ రత్న కుమారి,పల్లపోలు శ్రీనివాసరెడ్డి, వేములపాడు వైస్ సర్పంచ్ మండల సోషల్ మీడియా కన్వీనర్ చక్కా రాము, కో-కన్వీనర్ బాలాజీ, దేవయ్య, మల్లెల వెలుగొండయ్య,మాలపాటి రామిరెడ్డి,మౌలాలి, గోబ్బిల్ల శ్రీను,చింతం పిచయ్య,జెట్టబోయిన రమణయ్య,నాలి బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ ఉగ్ర ఆదేశాలతో ఏఎంసీ కార్యాలయంలో జండా వందనం చేసిన యారవ




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : ఒక్క వివాదం లేదు, ఒకరిపై ద్వేషం లేదు, మనిషి నిలువెల్లా మానవత్వం, అభిమానం నిండుగా ఉన్న యువ నాయకుడు ట్రబుల్ షూటర్ యారవ శ్రీను కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధికారిక ఆదేశాలతో ఆగస్టు 15వ తేదీన ఏఎంసీ కార్యాలయం నందు ఏఎంసీ సిబ్బంది కోరిక మేరకు జెండా వందనం చేయడం పట్ల కనిగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా యారవ శ్రీను




అభిమానులు స్వాతంత్ర దినోత్సవం తో పాటు ముందుగానే సంక్రాంతి పండుగ వేడుకలు జరుపుకుంటున్నట్లు ఉన్నది.ఎప్పుడు వచ్చామా అన్నది ముఖ్యం కాదునియోజకవర్గ ప్రజల్లో తక్కువ సమయంలోనే చెరగని ముద్రవేసిన యారవ శ్రీనును అభినందనీయుడని పామూరు మండల ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పుడు పోకిరి సినిమాలోని ఒక డైలాగ్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారంలో ఉన్నది. ఎప్పుడు వచ్చామా అన్నది ముఖ్యం కాదు గోల్ సాధించామా లేదా అనేది మాత్రమే ముఖ్యమని అందరి నోటా వినిపిస్తుంది.కార్యకర్తను ,నాయకుడిని ఒకేలా అభిమానించే గుణం యారవకు సొంతంసాధారణ ఓటరైన, ఒక స్థాయి నాయకుడైన, ఒక ప్రజా ప్రతినిధి అయిన అరరినీ సమానంగా చూడగలిగే గొప్ప గుణం యారవ శ్రీను కు పెట్టని ఆభరణాలు. మండలంలోని కందుల వారి పల్లి గ్రామం నుంచి మొదలైన తన రాజకీయ ప్రస్థానం, వాయువేగంతో నియోజకవర్గంలో రెండవ స్థానమైన ఏఎంసీ చైర్మన్ పదవిని అధిష్టించడం అతని వ్యక్తిత్వం ఎలాంటిదో అందరూ గమనించాలి. డాక్టర్ ఉగ్ర ఆశీస్సులు పొందిన మొదటి వ్యక్తి యారవ శ్రీనువివాద రహితుడుగా, సద్గుణ సంపన్నుడిగా, ట్రబుల్ షూటర్ గా ఎదిగిన యారవకు కనిగిరి నియోజకవర్గంలో డాక్టర్ ఉగ్ర ఆశీస్సులు పొందిన మొదటి వ్యక్తిగా నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది.చిరునవ్వే యారవ ప్రత్యేకతఎంతటి కష్టమైనా సమస్య అయినా, ఆనందం కలిగించే విషయమైనా రెండింటిని సమానంగా స్వీకరించి సమస్యలకు తన చిరునవ్వే సమాధానమని అనేలా ఉండే అతని ప్రవర్తన, అతని హావభావాలు దగ్గరగా చూసిన వారికి స్పష్టంగా అర్థం అవుతుందని తన సన్నిహితులు అంటుంటారు. మొత్తానికి కనిగిరి నియోజకవర్గంలో ఒక యువ నాయకుడు ఒక ఉన్నత స్థానం సాధించడం పామూరు మండల ప్రజలు గర్వించదగ్గ విషయం అని రాజకీయ విశ్లేషకులు సైతం భావిస్తున్నారు. జాతీయ జండా వందన కార్యక్రమంలో యారవతోపాటు అతని సన్నిహితులు పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, కావేరి రసూల్,నాగి రసూల్, శేషం మోషే తో పాటు పలువురు టిడిపి నాయకులు, మాజీ ఎంపీటీసీ కోటిరెడ్డి, మెంటా నరసింహారావు, సరాబు చంద్ర పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# కేటీఆర్ స్కూల్లో ఘనంగా 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కనిగిరిఆర్సీ ఇన్చార్జి, బస్థానిక కేటీఆర్ స్కూల్లో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ స్కూల్ అధినేత శ్రీ కుందురు తిరుపతి రెడ్డి, కరస్పాండెంట్ శ్రీ సూరా రఘురామిరెడ్డి హాజరయ్యారు. స్కూల్ ఛైర్మన్ కుందురు తిరుపతి రెడ్డి ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలను అలంకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి దేశం కోసం పోరాడిన వీరులను మనం ఎప్పుడు గుర్తించుకోవాలి, వారిని ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని సూచించారు. అలాగే కరస్పాండెంట్ రఘురాం రెడ్డి స్వాతంత్ర దినోత్సవ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, స్పీచ్, దేశభక్తి గీతాలు, మొదలైన పోటీలు నిర్వహించారు. వాటిలో ప్రతిభ కనబరిచిన వారికి చైర్మన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. చిన్నారులు వేసిన దేశ నాయకుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. పిరమిడ్స్ ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. పై కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. చివరిగా విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్ పంచారు.

# ఘనంగా 87వ వార్డ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.....

ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం (జగన్)

అధిక సంఖ్యలో కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో..... శుభోదయం న్యూస్:గాజువాక నియోజకవర్గం .87వ వార్డ్ పరిధిలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వార్డ్ పరిధిలో తిరుమల నగర్ అసోసియేషన్, సిదార్థ నగర్ అసోసియేషన్, కన్నంరెడ్డి అప్పలరాజు ప్లే స్కూల్, డాలి ప్లే స్కూల్, జేమ్స్ టాలెంట్ స్కూల్, రామకృష్ణ స్కూల్, మాజీ సైనికుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం (జగన్) పాల్గొని ముందుగా అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి త్రివర్ణ పతాకన్ని ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల ప్రాణ త్యాగాలతోనే మనకి ఈ స్వాతంత్రం వచ్చిందని, దేశ విదేశాల్లో వున్న మన భారతీయులందరూ ఈ రోజు పండుగ జరుపుకుంటారని, పిల్లలందరూ విద్యను బాగా అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, మాజీ సైనికులు దేశ రక్షణలోనే కాకుండా ఈరోజు



మంచి సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేసి అందులో నన్ను భాగస్వామ్యం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజ్, బిజెపి కో కన్వీనర్లక్కరాజు సోమరాజు,వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు,సెక్రెటరీ సత్తిబాబు, శిరసపల్లి బాబురావు,భాగ్యలక్ష్మి, కళ్యాణ్ చక్రవర్తి, సాయి వర్మ, తిరుమలానగర్ అసోసియేషన్, సిద్ధార్థ నగర్ అసోసియేషన్, స్కూల్ యాజమాన్యం, మాజీ సైనికుల అసోసియేషన్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా సర్పంచ్ పళ్ళ నాగమణి కబడ్డీ అప్పారావు.....



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో.... శుభోదయం న్యూస్:అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన పెద్ద ముషలివాడ గ్రామంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉన్నత ప్రాథమిక పాఠశాల హై స్కూల్, త్రివర్ణ పతాకన్ని ఆవిష్కరించి సర్పంచ్ పళ్ళ నాగమణి. తన అనంతరం స్కూల్ పిల్లలు అల్లూరి సీతారామరాజు సుభాష్ చంద్రబోస్ వేషధారణతో మన దేశ సంస్కృతిని తెలియపరిచారు ఎందరో మహానుభావులు మేధావులు మన భారతదేశానికి ప్రాణ త్యాగం చేశారు భవిష్యత్తులో పిల్లలు మరింత స్థాయికి ఎదగాలని నేటితరమే రేపటి పౌరులేనీ అన్నారు పిల్లలకు అన్ని సదుపాయాలు కలిగి ఉండాలని పాఠశాల మరింత పేరు ప్రతిష్టలు తేవాలని పల్లా నాగమణి అన్నారు దేశం కోసం ఎంతోమంది ప్రాణాలర్పించారని ప్రతి ఒక్క స్టూడెంట్ ఒక సైనికులు మెలగాలని మాట్లాడారు కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ ప్రిన్సిపల్ కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు కబాడీ అప్పారావు మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల ప్రాణ త్యాగాలతోనే మనకి ఈ స్వాతంత్రం వచ్చిందని, దేశ విదేశాల్లో వున్న మన భారతీయులందరూ ఈ రోజు పండుగ జరుపుకుంటారని, పిల్లలందరూ విద్యను బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, మాజీ సైనికులు దేశ రక్షణలోనే నడవాలని అన్నారు.,

## : మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



యాడికి శుభోదయం న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి వద్ద ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోన రోడ్డు లోని వివేకానంద హై స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.వివేకానంద హై స్కూల్ టీచర్లు,విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవం



గురించి చక్కగా వివరించడం జరిగింది చక్కగా వివరించడం జరిగింది చక్కగా వివరించడం జరిగింది. స్వాతంత్రం సాధించడానికి ప్రముఖులు చేసిన పోరాటాల గురించి వివరించడం జరిగింది. టెంకాయల నాగ రంగయ్య దేశభక్తి గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు బాలకృష్ణ బండారు, చందగాని ధ్రువ నారాయణ, చింత నరసింహ, ఉడుముల వెంకటరాముడు, గంగవరం పవన్, మెటికల చెన్నయ్య, కరెంటు జన, టెంకాయల నాగ రంగయ్య, గాంధీజీ స్కూల్ రామ మోహన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ



యాడికి శుభోదయం న్యూస్:మండలంలోని కోనప్పలపాడు గ్రామ సచివాలయం నందు 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు మరియు అంగన్వాడి సెంటర్లు, ఎంపీ యూపీ స్కూల్లో, జడ్పీహెచ్ స్కూలు యందు క్విజ్ పోటీలు వ్యాసరచన పోటీలు స్వాతంత్ర సమరయోధులు గురించి వ్యాసరచనలు ఆటల పోటీలు నిర్వహించారు.గెలిచిన వారికి తరగతి వారీగా మొదటి బహుమతి గోల్డ్ మెడల్, రెండవ బహుమతి సిల్వర్ మెడల్ ,మూడో బహుమతి పెన్ను ఇవ్వడంతో పాటు విద్యార్థులందరికీ స్వీట్స్ ఇవ్వడం జరిగినది.గత సంవత్సరం 10వ తరగతి స్కూల్ ఫస్ట్ వచ్చిన వారికి 10000 రూపాయలు సెకండ్ వచ్చిన వారికి 5000 రూపాయలు ఇస్తానని క్లాస్ 1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి చెప్పడం జరిగింది. చెప్పిన ప్రకారం స్కూల్ ఫస్ట్ వచ్చిన తెల్లాకుల దేవి కి ఫస్ట్ ప్రైజ్ 10000 రూపాయలు చాకలి రంగమ్మకు 5000 రూపాయలు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ రోజున ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లాసు వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ మారికే రామలక్ష్మమ్మ ఉప సర్పంచ్ పేయ్యల ప్రసన్న పంచాయతీ కార్యదర్శి రాము సచివాలయం సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశ వర్కర్స్ ఫీల్డ్ అసిస్టెంట్స్ లైన్ మెన్ గ్రామ ప్రజలు అందరూ పాల్గొని విజయవంతంగా చేయడం జరిగినది.

# స్టార్ పారడైజ్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




యాడికి శుభోదయం న్యూస్:ండలం కేంద్రంలోని స్టార్ పారడైజ్ హైస్కూల్ లో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 225అడుగుల జాతీయ పతాకంతో విద్యార్థులు స్టార్ పారడైజ్ హైస్కూల్ నుంచి యాడికి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.స్టార్ పారడైజ్ హై స్కూల్ నుండి ర్యాలీని ప్రారంభించి మహాత్మా గాంధీ విగ్రహం వరకు వెళ్లారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.పాత పోలీస్ స్టేషన్ వైశ్యా వీధి, మెయిన్ బజార్ గుండా ర్యాలీ నిర్వహించారు.స్టార్ పారడైజ్ హై స్కూల్ లో చిన్నారుల వేషధారణ అలరించింది.సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల మేనేజ్ మెంట్ నాగేంద్ర,రంగా, దాదభాష,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కావలిలో అట్టహాసంగా ఐకానిక్ సెల్ఫీపాయింట్ ప్రారంభోత్సవం

## కావలిచరిత్రను తిరగరాసినకావ్య

## ఉప్పొంగిన దేశభక్తితో జనసంద్రమైన కావలి



కావలి శుభోదయం న్యూస్: వేలమంది విద్యార్థుల జయజయ ధ్వానాలమధ్య, స్వతంత్రభారత్ కిజైఅంటూ 100అడుగుల జాతీయజెండాను గురువారం కావలి శాసన సభ్యుడుకావ్య క్రిష్టారెడ్డితెలుగుదేశంపార్టీజాతీయ ప్రధానకార్యదర్శి బీదరవిచంద్రతో కలిసి ఐదుగురుమానసికవికలాంగులతో ఆవిష్కరింపజేశాడు.ఐ లవ్ కావలి పేరుతో సెల్ఫీ ఐకానిక్ పాయింట్, జాతీయ మహనీయులు, కావలి ఎమ్మెల్యేల చిత్రపటాలను,ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసాడు .ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ ప్రతిఒక్కరూ జాతీయభావం అల వరుచుకొని పిల్లలలోదేశభక్తిని పెంపొందించి,జాతీయ సమైక్యతను కాపాడుకోవాలన్నాడు కావలి నియోజకవర్గం పై ప్రతి ఒక్కరు ప్రేమను పెంచుకోవాలని, దేశంలోనే కావలిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుందామన్నాడు.టిడిపి జాతీయప్రధానకార్యదర్శి బీదరవిచంద్ర మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల కాలంలో కావలిని అన్నివిధాలఅభివృద్ధి చేస్తామని,కావలిఅభివృద్ధికి ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి కేంద్ర బిందువుగా మారుతారని, గతంలో ఎన్నడూలేనివిధంగా,కావలిలో ఈ బృహత్తర కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి శ్రీకారం చుట్టారని,కావలిలో ఏర్పాటుచేసిన సెల్ఫీ ఐకానిక్ పాయింట్ ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నాడు. జాతీయసమైక్యతను కాపాడడంలో ప్రతి ఒక్కరు ముందుండాలనిపిలుపునిచ్చాడు.వైసిపిప్రభుత్వం కూల్చివేతలతోపరిపాలన మొదలుపెడితే, టిడిపి నిర్మాణాలతో పరిపాలన ప్రారంభిస్తున్నామన్నారు.

# జాతీయవాదమా జాతీయోన్మాదమా?




ఇవాళ వ్యక్తులుగా పౌరులూ, సమాఖ్యలో భాగంగా ఉన్న రాష్ట్రాలూ తమ హక్కులను కోల్పోయే పరిస్థితి కనిపిస్తోంది. జాతీయవాదం పేరుతో జాతీయోన్మాదాన్ని పాలకులు ప్రేరేపిస్తున్నారు. భిన్నాభిప్రాయాలను దేశ వ్యతిరేకమైనవిగా ముద్ర వేస్తున్నారు. రాజకీయ వ్యతిరేకతను, పౌర సమాజంలో భిన్నాభిప్రాయాలను కలిగివుండి, పాలనను విమర్శించే ప్రతి ఒక్కరినీ ప్రస్తుత భారత పాలక వ్యవస్థ తరచుగా దేశ వ్యతిరేకులుగా చిత్రీకరించింది. ఈ ద్వేషభావం... అసలు జాతీయవాదం అంటే ఏమిటి, నిజమైన జాతీయవాది ఎవరు అనే మౌలిక ప్రశ్నలను లేవనెత్తింది. జాతీయవాదం అనే పదం విభిన్న రాజకీయ తత్త్వశాస్త్రాల ద్వారా ప్రత్యేకంగా గుర్తించబడింది. జాతీయవాదంపై వలసవాద వ్యతిరేక దృక్పథం... కుల, మత, వర్గ, ప్రాంతీయ అనుబంధాలతో సంబంధం లేకుండా నిర్దిష్ట రాజకీయ భౌగోళిక ప్రాంతంలో నివసించే ప్రజలందరినీ తప్పనిసరిగా కలుపుతుంది. శక్తిమంతమైన వలస పాలకుల నుండి భార తదేశం విముక్తి పొందేందుకు అటువంటి జాతీయవాద దృక్పథం చాలా అవసరం. ఆ విధంగా, స్వాతంత్ర్య పోరాటంలో అందరినీ కలుపుకొని పోవడం వల్ల జాతీయవాదపు రాజ్యాంగ దార్శనికత అభివృద్ధి చెందింది. ఇతర సంకుచిత గుర్తింపుల కన్నా మిన్నగా అది పౌరుల ప్రాధాన్యాన్ని గుర్తిస్తుంది. మతం లేదా జాతి వంటి వివాదాస్పద పరిగణనలపై ఆధారపడిన జాతీయవాద విభజన దృక్పథం తన లోపలే ఒక శత్రువును కనుగొంటుంది. విభజించి పాలించే వలస రాజ్యాల ప్రాజెక్టును లక్ష్యంగా చేసుకున్న బ్రిటిష్ వలసవాద వారసత్వపు కమ్యూనల్ అవార్డు చరిత్ర దృష్ట్యా, భారతదేశంలోని మతపరమైన మెజారిటీ శక్తులు ఇప్పుడు ముస్లింలను లోపలి శత్రువుగా ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ముస్లిం, ముజ్రా, మంగళసూత్ర, మందిర్ వంటివి సార్వత్రిక ఎన్నికలలో అధికార పార్టీ విభజిత ఎన్నికల చర్చలో ఆధిపత్యం చలా యించాయి. కానీ, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఇతర జీవనోపాధి సమస్యలు దాని పాలనను సవాలు చేశాయి. జాతీయవాదపు వలసవాద వ్యతిరేక దృక్పథంలోని మరొక కోణం ఏమిటంటే... వైవిధ్యాన్ని వేడుకగా జరుపుకోవడమే! నిజానికి, భారత రాజ్యాంగం, దానిలోని అనేక నిబంధనలు, దేశ న్యాయశాస్త్రం అనేవి భిన్నత్వంలో ఏకత్వాన్ని ఎల్లప్పుడూ ఆధునిక భారత జాతీయవాదపు కొనసాగుతున్న ఇతివృత్తంగా సమర్థించాయి. దేశం దైవపరిపాలనచే నడుస్తోందనే దృష్టి కోణం ఉద్దేశపూర్వకంగా దేశం, దాని ప్రజల సజాతీయ దృక్పథాన్ని ప్రోత్సహించడం ద్వారా వైవిధ్యాన్ని అణిచివేస్తుంది. జాతీయతలోని అనేక ఉపజాతి విధేయతలు తప్పనిసరిగా పరస్పర విరుద్ధమైనవి కానప్పటికీ, వాస్తవానికి అవి పరి పూర్ణమైనవి అనే వాస్తవాన్ని గుర్తించడానికి ఇది నిరాకరిస్తుంది. ఉదాహరణకు, భాషాపరమైన గుర్తింపులు జాతీయ గుర్తింపుతో విభేదించాల్సిన అవసరం లేదు. స్వాతంత్ర్య పోరాటం భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ పోరా టాన్ని హృదయపూర్వకంగా స్వీకరించింది, దాని చట్టబద్ధ మైన ప్రజాస్వామ్య స్వభావాన్ని గుర్తించింది. కానీ, భిన్న త్వానికి విరుద్ధమైన వారు విస్తృతమైన జాతీయ గుర్తింపు పేరుతో సమాజంపై ఏకరూప దృక్పథాన్ని రుద్దడానికి ప్రయ త్నిస్తారు. ఒక దేశం – ఒకే మార్కెట్, ఒక దేశం – ఒకటే భాష, ఒక దేశం – ఒకేసారి ఎన్నికలు, ఒక దేశం – ఒకటే పన్ను అలాంటి అసహన ప్రయత్నాలకు ఉదాహరణలు. ప్రస్తుత పాలక జాతీయవాద కథనం ప్రజల సామాజిక, ఆర్థిక శ్రేయస్సుతో కూడిన చిహ్నాలతో దేశం గురించిన నైరూప్య ఆలోచనను స్పృహతో ప్రోత్సహిస్తుంది. సాంఘిక, ఆర్థిక అసమానతలను సాధారణ మనిషికి హాని కలిగించేలా చేస్తుంది. కార్పొరేట్ సంపదలో పెరుగుదలను అసహజమైన అసమానతలపై జాతీయ గర్వకారణంగా చూపుతుంది. ఈ దృక్పథం అంతిమంగా కులం, వర్గం, అటువంటి ఆధిపత్య ధోరణులన్నింటినీ శాశ్వతంగా కొనసాగించే లక్ష్యానికే ఉపయోగపడుతుంది. జాతీయవాదానికి సంబంధించి పైన పేర్కొన్న వక్రీకృత దృక్పథం స్వభావం ఏమిటంటే, ప్రక్రియ దిద్దు బాటును ప్రభావితం చేసే లక్ష్యంతో వాస్తవికతపై విమర్శనాత్మక ప్రశంసలను నిరోధిస్తూనే, గతం లేదా వర్తమానాన్ని విమర్శారహితంగా కీర్తించడం! అటువంటి విమర్శనాత్మక దృక్పథాన్ని వృత్తిపరమైన నిరాశా వాదంగా కొట్టివేయడం జరుగుతుంది. కానీ, ఇది యథాతథ స్థితిని మాత్రమే ప్రోత్సహిస్తుంది. దేశ పురోగతిని అడ్డుకుంటుంది. నిరంకుశ జాతీయవాద ఉద్దేశ్యం స్వార్థ ప్రయోజనాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. అందు వల్ల, భారతదేశ నాగరికత వారసత్వంగా ఉన్న వాదనా విధానం అణచివేయబడింది. దేశద్రోహం వంటి ప్రాచీన చట్టాల బలిపీఠం వద్ద వాక్ స్వాతంత్ర్యాన్ని త్యాగం చేశారు. భిన్నాభిప్రాయాలను దేశ వ్యతిరేకమైనవిగా ముద్ర వేస్తారు. పౌర హక్కులు, స్వేచ్ఛ వంటివి జాతీయవాద ప్రాజెక్టుకు సహించరానివిగా చిత్రీకరించబడ్డాయి. నిజమైన జాతీయవాదం దాని సొంత గుర్తింపును మాత్రమే ప్రోత్సహిస్తుంది, ఆత్మగౌరవాన్ని వేడుక చేసు కుంటుంది. కానీ, జాతీయోన్మాదం బలవంతంగా, అసంకల్పితంగా అటువంటి స్వీయ అహంకారాన్ని దాని పౌరులపై మోపుతుంది. అటువంటి జాతీయోన్మాదాన్ని ప్రశ్నించే ఎవరైనా దేశం పట్ల అసంతృప్తిని ప్రదర్శించే వ్యక్తిగా పరిగణించబడతారు. నిజానికి అసమ్మతి అనేది ప్రజాస్వామ్యంలో ఓ అంతర్భాగం. కానీ, మెజారిటీ ప్రాజెక్ట్‌ను వ్యతిరేకించే సామాజిక, రాజకీయ శక్తులు చట్టబద్ధమైన జాతీయ గర్వాన్ని తగినంతగా ప్రకటించనప్పుడు జాతీయోన్మాదం విశ్వసనీయతను పొందుతుంది. ఆధునిక భారతీయ జాతీయవాదాన్ని ప్రజాస్వామ్యం, భాష, మతపరమైన బహుళత్వం, వైవిధ్యం, సమాఖ్యవాదం, లౌకికవాదం, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం మొదలైన రాజ్యాంగ విలువలపై తిరుగులేని నిబద్ధతతో నిర్వచించాలి. అందువల్ల రాజ్యాంగ జాతీయవాదం ఆధునిక ప్రజాస్వామ్యాలలో అభివృద్ధి చెందిన పౌరసత్వ భావనపై కేంద్రీకృతమై ఉంది. దీనికి విరుద్ధంగా, విభజన గుర్తింపులపై ఆధారపడిన జాతీయవాదం... రాజ్యాంగవాదానికి వ్యతిరేక సిద్ధాంతం. అందువల్ల, మెజారిటీ గుర్తింపుపై ఆధారపడిన జాతీయవాద కథానాయకుడు రాజ్యాంగపు ప్రాథమిక నిర్మాణాన్ని ద్వేషిస్తాడు. అటువంటి మెజారిటీ జాతీయ వాదం అసంపూర్తిగా ఉన్న ప్రజాస్వామిక ప్రాజెక్టులో కొనసాగుతున్న సామాజిక దోష రేఖలను ఉపయోగించు కోవడం ద్వారా అభివృద్ధి చెందుతుంది. అంబేద్కర్ 'రాజ్యాంగ నైతికత అనేది సహజమైన భావన కాదు, ఎవరికి వారు పెంపొందించుకోవాల్సినది' అని గమనించారు. అందువల్ల, మెజారిటీ జాతీయవాదానికి వ్యతిరేకంగా పోరాటం కేవలం నైతిక లేదా నైతిక విమర్శ కాదు. రాజ్యాంగ ప్రజాస్వామ్యంలో నేటికీ కొనసాగుతున్న సామాజిక లోపాలను సరిదిద్దడానికి కఠిన ప్రయత్నం అవసరం. కొందరిని అతి శక్తిమంతుల్ని చేసే ఘనత వహించిన జాతీయవాదంపై తద్వారానే పోరాడ వచ్చు. కానీ జాతీయవాదపు లౌకిక, ఉదారవాద విమర్శ మెజారిటీ జాతీయవాద సాంస్కృతిక అంశాలపై దృష్టి పెడుతోంది. అసలు జాడ్యాన్ని విడిచిపెట్టి, దాని లక్షణాలపై మాత్రం ఇలాంటి పోరాటం చేస్తే, అది స్వీయ ఓటమినే మిగులుస్తుంది. దానికి బదులు అటువంటి వక్రీకృత జాతీయవాద ప్రపంచ దృక్పథానికి జవజీవాలను అందించే సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక దోష రేఖలకు వ్యతిరేకంగా నిరంతర పోరాటం సాగించడమే మార్గం.

# మీడియా స్వేచ్ఛకు కళ్లెమా!




వక్ఫ్ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఏర్పాటు చేయకతప్పని పక్షం రోజుల్లోనే ప్రస్తుతం భిన్నవర్గాల పరిశీలనలో ఉన్నదని చెబుతున్న బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ రెగ్యులేషన్ బిల్లు ముసాయిదాను కేంద్రంలోని ఎన్డీయే సర్కారు వెనక్కి తీసుకుంది. కారణమేదైనా ఇది ఆహ్వానించ దగ్గ పరిణామం. ఈ బిల్లు తొలి ముసాయిదా నిరుడు నవంబర్‌లో విడుదల చేయగా దానిపై వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామని చెబుతూ గత నెల రెండో ముసాయిదా తీసుకొచ్చారు. తాజాగా దాన్ని కూడా వెనక్కి తీసుకున్నారు. వచ్చే అక్టోబర్ 15 వరకూ ముసా యిదా బిల్లుపై సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతుందని ప్రభుత్వం చెబుతోంది. బహుశా శీతా కాల సమావేశాలనాటికి దీనికి తుదిరూపం ఇవ్వాలన్నది పాలకుల ఉద్దేశం కావొచ్చు. డిజిటల్ మీడియా ప్రస్తుతం ఊహకందని రీతిలో విస్తరించింది. 1959లో ప్రయోగాత్మకంగా ఢిల్లీలో ప్రారంభించిన టెలివిజన్ ప్రసారసేవలు 80వ దశకం చివరినాటికి కొత్త పుంతలు తొక్కాయి. స్టార్ టీవీ, ఎంటీవీ, బీబీసీ, సీఎన్ఎన్ వగైరాలు జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. ప్రస్తుతం యూట్యూబ్, ఫేస్‌బుక్, ట్విటర్‌వంటి సామాజిక మాధ్యమాలతోపాటు ఓటీటీలు వచ్చాయి. వాట్సాప్, టెలిగ్రామ్ వంటివి సరేసరి. అన్నింటా మంచీ చెడూ ఉన్నట్టే వీటివల్ల కూడా సమస్యలు ఎదురువుతూ ఉండొచ్చు. అవి దుష్పరిణామాలకు దారితీయటం నిజమే కావొచ్చు. అందుకు తగిన చట్టాలు తీసుకు రావటం కూడా తప్పేమీ కాదు. కానీ ఈ మాధ్యమాలను నియంత్రించే పేరిట భావప్రకటనా స్వేచ్ఛకు కళ్లెం వేయాలనుకోవటం, అసమ్మతిని అణిచేయాలనుకోవటం ప్రజాస్వామ్యంలో మంచిది కాదు. బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ రెగ్యులేషన్ ముసాయిదా బిల్లు చేస్తున్నది అదే. గతంలో కేబుల్ రంగం హవా నడిచినప్పుడు వీక్షకులకు ఇష్టం ఉన్నా లేకున్నా అనేక చానెళ్లు వచ్చిపడేవి. వర్తమానంలో అలా కాదు. ఏం చూడాలో, వద్దో నిర్ణయించుకునే స్వేచ్ఛ వీక్షకులకు ఉంటుంది. పార్టీలకు అమ్ముడుపోయిన చానెళ్లు వాస్తవాలను వక్రీకరిస్తున్నారని అర్థమయ్యాక జనం వాటిని చూడటం మానుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో ప్రత్యామ్నాయాలను వెదుక్కుంటున్నారు. తమకు నచ్చిన, తాము తెలుసుకోవాలనుకుంటున్న విషయం ఉన్నదనుకుంటేనే ఆన్‌లైన్‌లో లభ్య మయ్యే వీడియోలను వీక్షిస్తారు. వార్తా విశ్లేషణలను చదువుతారు. ఒక అంశంపై ఎవరెవరి అభిప్రా యాలు ఎలావున్నాయో తెలుసుకుంటారు. ఈ క్రమంలో సహజంగానే ప్రజలను పక్కదోవపట్టించేవాళ్లు ఉంటారు. అశ్లీలతనూ, దుర్భాషలనూ గుప్పించేవారుంటారు. తప్పుడు కథనాలను ప్రసారం చేసేవారూ ఉంటారు. అలాంటివారిపై తగిన చర్యలు తీసుకోవటాన్ని ఎవరూ కాదనరు. కానీ నిజాయితీగా అభిప్రాయాలు వ్యక్తీకరించేవారిని కూడా వారితో సమంచేసి శిక్షించే ధోరణి ఎంతవరకూ సబబు? అత్యధిక వీక్షకుల్ని రాబట్టుకుంటున్న ఆన్‌లైన్ మాధ్యమాలకు సైతం ముసా యిదాలో ఏముందో అధికారికంగా తెలియదు. అనేకానేక ఆన్‌లైన్ చానెళ్లు, ఇతర ప్రచురణ మాధ్య మాలూ సభ్యులుగా ఉన్న డిజిపబ్ వంటి స్వయంనియంత్రణ సంస్థలకే ఈ ముసాయిదాపై ప్రభుత్వం నుంచి ఎలాంటి వర్తమానమూ లేదు. మరి కేంద్రం ఇంతవరకూ సాగించామంటున్న సంప్రదింపులు ఎవరితో జరిగినట్టు? రెండు మూడు ఓటీటీ యాజమాన్యాలనో, కార్పొరేట్ రంగ ఆధిపత్యంలో సాగుతున్న ఇతర మాధ్యమాలనో, తాము నిపుణులుగా భావించేవారినో సంప్రదిస్తే సరిపోతుందా? సాగు చట్టాల విషయంలోనూ లక్షలాదిమంది రైతులతో, వేలాది సంఘాలతో చర్చించామని అప్పట్లో ప్రభుత్వం చెప్పింది. చివరకు ఏమైంది? రైతులు పట్టుదలగా పోరాడాక వెనక్కు తీసుకోకతప్పలేదు. సమస్యేమంటే...ట్విటర్‌లో లక్షల్లో అనుయాయులున్న రాజకీయ నాయకులు మొదలుకొని ధ్రువ్‌రాఠీవంటి పాపులర్ యూట్యూబర్‌ల వరకూ... ఎంతో నిబద్ధతతో సీనియర్ జర్నలిస్టులు నడిపే మాధ్యమాలవరకూ అందరినీ ముసాయిదా బిల్లు ఒకే గాటన కడు తోంది. ఆఖరికి పత్రికలూ, చానెళ్లూ అనుబంధంగా నడుపుతున్న డిజిటల్ మాధ్యమాలు సైతం ఈ పరిధిలోకొస్తాయి. పైగా ఈ కార్యకలాపాలు క్రిమినల్ చట్టాల పరిధిలోకి కూడా వెళ్లి అనేక కేసులు దాఖలవుతాయి. అరెస్టయితే బెయిల్ దుర్లభమవుతుంది. తటస్థంగా విశ్లేషణలందిస్తూ వేలల్లోనో, లక్షల్లోనో వీక్షకుల్ని సంపాదించుకుంటున్న వ్యక్తులు కూడా ఈ బిల్లు చట్టమైతే అనేకానేక పత్రాలు దాఖలుచేయాల్సివస్తుంది. అంతేకాదు...ఒక గ్రీవెన్స్ అధికారిని నియమించుకోవటం, స్వీయ మదింపు కమిటీని ఏర్పాటుచేసుకోవటం తప్పనిసరవుతుంది. ఈ వ్యయాన్నంతా వీక్షకులనుంచి వసూలు చేయటం సాధ్యమేనా? అసలు వచ్చే ఆదాయం ఎంత? పైగా తప్పుడు కథనాలు ప్రసారం చేశారనుకుంటే వారెంట్ లేకుండా దాడులు చేసి పరికరాలను స్వాధీనం చేసుకునే అధికారం ప్రభు త్వాలకు వస్తుందంటున్నారు. ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ విధించి విపక్షాలను జైళ్లలో కుక్కి అసమ్మతిని అణి చేశారని బీజేపీ తరచు చెబుతుంటుంది. రాజ్యాంగాన్ని హత్య చేసిన రోజుగా ప్రతియేటా జూన్ 25ను పాటించాలని కూడా పిలుపునిచ్చింది. అలాంటి పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ ముసాయిదాను తీసుకురావటం, దాన్ని బహిరంగపరచకపోవటం వింత కాదా? మన పొరుగు నున్న బంగ్లాదేశ్‌లో హసీనా హయాంలో ఇలాంటి చట్టాన్నే తీసుకొచ్చారు. కానీ అక్కడ నిరసన వెల్లువ ఆగిందా? తమ నిర్ణయాలపై సామాన్యులు ఏమనుకుంటున్నారో, వారిలోవున్న అసంతృప్తి ఏమిటో తెలుసుకోవటానికి డిజిటల్ మీడియా తోడ్పడుతుంది. అది పాలకులకే మంచిది. మీడియా స్వేచ్ఛకు గొడ్డలిపెట్టయిన ఇలాంటి ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవటం ఉత్తమం.

# ఏది నిజమైన స్వాతంత్ర్యం...!

స్వాతంత్ర్యమంటే ఏమిటో నిర్వచించుకోలేని దశలోనే దశాబ్దాలు గడిచిపోవడం నిజంగా విషాదకరం' అంటారు ఆరుద్ర. స్వాతంత్ర్య పోరాటంలో ఆస్తులు, అశువులు కోల్పోయిన యోధులంతా బహుశా నేడు తిరిగి పుట్టినా ఈ పరిస్థితులలో మార్పు రాదేమో..!

అయినా నిరాశా పూరిత వ్యాఖ్యానాలు అనవసరం.

దేశంలో ఎన్నెన్నో మార్పులు, అభివృద్ధి అనివార్య మయ్యాయి. సాంకేతిక రంగంలో వినూత్నమైన ఆవిష్కరణలు జరిగాయి. చంద్రుని మీదకు ప్రయా ణాలు విస్తృతమయ్యాయి. ఆర్థిక పరమైన వృద్ధి సాధ్యమైంది. 'అభివృద్ధి చెందవలసిన' దేశం 'అభివృద్ధి చెందిన దేశంగా' రూపురేఖలు మార్చు కుంది. ప్రతి ఒక్క రంగంలో ఈ మార్పు కనిపిస్తుం ది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో మనుషులను సజీవంగా యాంత్రికతతో నిలుపుతున్నాం. మానవ రహిత వ్యోమనౌకలను అంతరిక్షంలోకి పంపగలుగుతున్నాం. మరొకవైపు దేశ స్వాతంత్ర్యం అంటే ఇదేనా అనే 'విరుపులు' కూడా ఉన్నాయి.

అక్షర సత్యంగా ఆ కవి మాటలు..

ఈ మెరుపులు నాణేనికి ఒకవైపు. మరి రెండోవైపు...! 'ఆకాశం అందుకొనే ధర లొకవైపు, అంతులేని నిరుద్యోగమింకొక వైపు అవినీతి, బంధుప్రీతి చీకటి బజారు..." అని శ్రీశ్రీ అయిదు దశాబ్దాల క్రితమే ఆవేదనను వ్యక్తం చేశారు. ఏడున్నర పదుల స్వాతంత్ర్యం పూర్తి చేసుకున్నప్పటికీ, నాటి మహాకవి ఆవేదన అక్షర సత్యంగానే మిగలటం విచారం కలిగిస్తుంది. "భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దేశంలోని ఆసేతు హిమాచల పర్యంత ప్రజలంతా ప్రగతి ఫలాలు అందుకోవాలని" ఆశించిన నెహ్రూ కలలు 'కల్ల' కావడం శోచనీయం.

బతుకు భరోసా ఇవ్వని స్వాతంత్ర్యం!

నాలుగు వైపులా నీరున్నా 'అన్నదాతకు' బతుకు భరోసా లేదు. పీజీలు చేసినా పిడికెడు బువ్వ కోసం నిరంతర ఆరాటంలో యువత ఉన్నారు. అటవీ ప్రాంతంలో అభివృద్ధి ఛాయలు పావు వంతు కూడా లేవు. ఆదివాసుల జీవనం ఎంత దుర్భరమో దుర్భిణి వేసి చూసినా నాయకులు లేరు. ఆగష్టు పదిహేనున జెండాకు వందనం చేసే నాయకులకు సహితం ఏది నిజమైన స్వాతంత్ర్యం "నిజంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందా" అనే సందేహాలున్నాయి. రాజ్యాంగ ప్రవేశికలో 'భారతదేశం లౌకిక దేశమని' పేర్కొన్నారు. ఆ ఛాయలు మాత్రం మణిపూర్ లాగానే కనిపిస్తున్నాయి. దానికి ఎవరు బాధ్యు లంటే 'అంతటా' నిశ్శబ్దం ఆవహిస్తుంది. భాష, కులం, మతం, ప్రాంతం, వర్గం ఇవి నేడు దేశాన్ని నడిపిస్తున్న తరుణంలో 'పాడవోయి భారతీయుడా ప్రగతి గీతిక'ని ఎలా నినదించాలి? "అధికారాన్ని ప్రజాపాలనకి, వారి అభివృద్ధికి నాయకులు వినియోగించాలని" చెప్పిన రాజ్యాంగ నిర్మాతల ఉపదేశాలు కేవలం నాయకుల ఉపన్యాసాలకే పరిమితం కావడం మరో విషాదం. స్త్రీ, బాలికల సం'రక్షణ' అంకెలు ఘనం. ఆచరణ శూన్యం. 'మండుతున్న' ప్రాంతాలు అందుకు ప్రత్యక్ష సాక్ష్యం. స్వాతం త్రం కేవలం నామమాత్రపు అంశం'గా ఏర్పడే అవకాశం ఉందని బాబు రాజేంద్రప్రసాద్ ఆనాడే హెచ్చరిక జారీ చేశారు. మరి వర్తమాన, రాబోయే తరాలకు ఏది నిజమైన స్వాతంత్ర్యమో ఎలా వివరించగలం?

ఉద్యమాల సిలబస్ తీసేసి..

విశ్వవిద్యాలయాలు, విద్యాలయాలు సహితం స్వాతంత్ర్య దినోత్సవం కోసం ఆటలు ఆడిస్తున్నారు. వివిధ రకాల పోటీలు పెడుతున్నారు. బహుమతులు ఇస్తున్నారు. కానీ ఆగస్టు 15 గొప్పతనం,



ఉద్యమ స్ఫూర్తి పోరాటాలు గురించి వివరించే 'సిలబస్'లను మాత్రం దూరం చేస్తు న్నాయి. అభివృద్ధి అంటే 'సాంకేతికంగా' ఎదగ డం కాదు. సంపద, ఉత్పత్తి, శ్రమ, పెట్టుబడులకు సమానమైన ఫలితం దక్కడం. సామాన్యుడి నుంచి సంపన్నుల వరకు స్వాతంత్ర్య ఫలాలను, కనీస సౌకర్యాలను పొందగలగడం. భద్రతతో కూడిన బతుకును స్వేచ్ఛగా అనుభవించగలగటం. భ్రమలు లేని వాస్తవ సమాజాన్ని నిర్మించడం. 1857 నుంచి 1947 వరకు ఉధృతంగా పోరాటాలు చేసి ధన, మాన, ప్రాణాలను తృణంగా సమర్పించిన నిస్వార్థ నాయకుల జీవితం గురించి వివరించాల్సిన అవసరం వర్తమానంలో ఉంది. కానీ... ఆ దిశగా 'విద్యా విధానం'లో తగు మార్గదర్శక సూత్రాలు లేవు. ఉన్నవాటిని సహితం 'రాజకీయ, మత ప్రయోజనాల ప్రాతిపదికగా 'పుస్తకాల' నుంచి తీసేయడం ఎటువంటి 'పునఃనిర్మాణమో' ఏలికలే చెప్పాలి.

తిండి, విద్య, వైద్యం అందని ఫలాలే..!

'సమ సమాజమనే కల వాస్తవం కాదని ఏభై సంవత్సరాల స్వాతంత్ర్యం నాకు చెప్పింది. కానీ... సమన్యాయం, అందరికీ తిండి, విద్య, వైద్యం కూడా అందని ఫలాలని నాకు తెలిసింది. మరెందుకీ స్వాతంత్ర్యమని రాబోయే తరాలు చింతిస్తే ఆ తప్పుకు బాధ్యత ఎవరు తీసుకుంటారని 'అలిశెట్టి ప్రభాకర్ చేసిన వ్యాఖ్యానం నేటికీ సత్యం.